

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

11 జులై 2025 పేజీలు : 08


# ప్రభుత్వ విద్యారంగంలో కొత్త చరిత్ర

## ముత్తుకూరు హైస్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

- చిన్నారుల బంగారు భవితను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులదీ కీలకపాత్ర
- నారా లోకేష్ బాబు వినూత్న ఆలోచనే మెగా పేరెంట్స్- టీచర్స్ మీటింగ్
- వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధిని మరిచి అరాచకాలు, కక్షసాధింపులు, దోపిడీకే పరిమితమయ్యారు
- చేసిన పాపాలకు ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నారు
- చిన్నారులు మల్లిక వర్షిత, చింతకుంట వేేంద్రలను సోమిరెడ్డి ఫౌండేషన్ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




నెల్లూరు, మేజర్‌న్యూస్ :

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు వినూత్న ఆలోచనే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ అని, ఇది ప్రభుత్వ విద్యారంగంలో కొత్త చరిత్ర అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ స్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌కు ఎమ్మెల్యే సోమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ స్కూలును మోడల్ హైస్కూలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కలెక్టర్ ఆనంద్‌తో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సహకారంతో హైస్కూలును అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. హైస్కూలులో కంప్యూటర్ ల్యాబ్‌కు రూ.10 లక్షలు సీఎస్ఆర్ నిధులతో 20 కంప్యూటర్లు అందజేసిన కెనరా బ్యాంకు ప్రతినిధులకు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. డిజిటల్ రూమ్ ఏర్పాటుకు

-మిగతా 2లో

# దేశ భవిష్యత్తుకు పునాది తరగతి గదే

- మంత్రి నారా లోకేష్ పాఠశాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు
- మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా సమస్యలకు పరిష్కారం
- ఆర్ఎస్ఆర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం
- పేటీఎం 2.0లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ



నెల్లూరు, మేజర్‌న్యూస్ :


దేశ భవిష్యత్తుకు తరగతి గదే పునాది అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమంలో మంత్రి నారాయణతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సభ ప్రాంగణానికి చేరుకున్న నేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు విద్యార్థులు తల్లిదండ్రులు స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇలాంటి వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ మీటింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు. పాఠశాల అభివృద్ధిలో టీచర్లు తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలకు దగ్గర అవుతారనీ, పాఠశాలల్లో ఎంత నాణ్యమైన విద్య అందుతుంది, ఎలాంటి వసతులు ఉన్నాయనేది అర్థమవుతుందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారం అవుతాయని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లలతో రోజూ 15 నిమిషాలు మాట్లాడితే వారు ఏం నేర్చుకుంటున్నారో తెలుస్తుందన్నారు. తల్లిదండ్రులు కూడా మీరు పడుతున్న



కష్టాలను పిల్లలకు తెలిజేయాలని, కష్టపడే తత్వాన్ని అలవాటు చేయాలన్నారు. బడిలో విద్యార్థుల బాధ్యత టీచర్లది. ఇంట్లో తల్లిదండ్రులదని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే

-మిగతా 2లో

# ప్రసన్నకు బిగ్‌షాక్




- సంస్కారం లేని ప్రసన్నతో మేముండమంటూ వైసిపి వీడి టిడిపిలో చేరిన మహిళా సర్పంచ్
- ప్రశాంతమ్మను కించపరుస్తూ అసభ్యకరంగా మాట్లాడిన మాటలు విని చాలా బాధ పడ్డాను
- మహిళలకు అగౌరవపరిచే ప్రసన్న మాటలకు నిరసనగా వైసిపికి రాజీనామా చేశాను
- ఊటుకూరు పెద్దపాలెం సర్పంచ్ మేకల ప్రసన్న

వివరాలు 2లో



విజయవంతంగా ముగిసిన

# రొట్టెల పండుగ



- సుమారు 10 లక్షలపైగా విచ్చేసిన భక్తులు
- ఏర్పాట్ల పట్ల భక్తుల సంతృప్తి
- పారిశుద్ధ్య కార్మికుల సేవలకు భక్తుల సలాం
- కంట్రోల్ రూం సేవలు భేష్
- ప్రజా ప్రతినిధులు, అధికారుల పనితీరుకు ప్రశంసలు

వివరాలు 3లో

వీపీఆర్ పేరు చెబితే చాలు..

# ప్యాంట్ తడిచిపోతోంది

టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి

03 పేజీలో



- వైసీపీ నీచ సంస్కృతిని సభ్య సమాజం ఛీదరించుకుంటోంది
- ఎంపీ వేమిరెడ్డికి ఉంది అభిమానులు కాదు.. భక్తులు
- కొన్ని వేలమందికి మూడు పూటలా కడుపు నింపుతున్నారు
- ప్రసన్నను ముందుకు నెట్టి అనిల్ కుమార్ రాజకీయ పబ్బం గడుపుతున్నాడు

## ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేటుకు మించి విద్యాబోధన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ స్కూళ్లలో కార్పొరేటుకు మించి విద్యాబోధన జరుగుతోందని, పేద బిడ్డల బంగారు భవితను తీర్చిదిద్దడమే మంత్రి లోకేష్ లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారని సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మనుబోలు మండలం వడ్లపూడిలో సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శృతి దంపతులు పర్యటించారు. తొలుత గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వడ్లపూడిలోని ప్రభుత్వ స్కూలులో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో పాల్గొని విద్యారంగంలో కూటమి ప్రభుత్వం తెచ్చిన మార్పులను వివరించారు. చిన్నారులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను పరిశీలించడంతో పాటు నూతనంగా తెచ్చిన మార్పులు చూసి సంతోషం వ్యక్తం చేశారు. కార్పొరేటు స్కూళ్లను తలదన్నేలా ప్రభుత్వ



స్కూళ్లకు విద్యాబోధనకు చర్యలు చేపట్టిన మంత్రి నారా లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## దేశ భవిష్యత్తుకు పునాది తరగతి గదే


*(మొదటి పేజీ తరువాయి)*

తీర్చిదిద్దబడుతుందని చెప్పారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15 వేలు వారి తల్లుల అకౌంట్లలో వేశారని, ప్రతి శనివారం నో బ్యాగ్ డేగా నిర్వహిస్తూ.. చిన్నారులపై భారాన్ని తగ్గిస్తున్నారని వివరించారు. సన్నబియ్యంతో పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని, లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ స్కీం కింద పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌ను అభివృద్ధి చేసి విద్యార్థులకు మంచి వసతులు కల్పిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కాంక్షించారు. నెల్లూరు సిటీలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నా యన్నారు. నాలుగు కోట్లతో పూడికతీత పనులు చేపట్టడం శుభపరిణామం అని తెలిపారు. గత ఐదేళ్లుగ పూడిక తీత పనులు చేపట్టాలేదన్నారు. ఏడాది పాలనలో ప్రజలు ఎంతో ప్రశాంతంగా సంతోషంగా ఉన్నారని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం విశేష ఆదరణ లభిస్తుందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 45వేల94 ప్రభుత్వ ఎయిడెడ్ స్కూల్స్ పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొనడం జరుగుతుందని.. భారతదేశంలోనే ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం జరగలేదన్నారు. విద్యార్థుల చదువు నడవడికలు పేరెంట్స్ తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. పెద్ద పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉద్దేశంతో మంత్రి నారా లోకేష్ పేరెంట్స్ టీచర్ మీటింగ్ పెట్టారన్నారు. నెల్లూరు ప్రజల తరపున మంత్రి లోకేష్‌కి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.. చదువుకు పేదరికం అడ్డు కాదని అందుకే నేనొక నిదర్శనం అని తెలిపారు. పిల్లలకు చదువే తల్లిదండ్రులు ఇచ్చే ఆస్తి అని.. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ, సంక్షేమాన్ని మా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అందిస్తున్నామన్నారు. తాను చదివి తొలి ఉద్యోగం చేసిన విఆర్‌సి పాఠశాలను గత ప్రభుత్వ మూసేసిందని మండిపడ్డారు. 15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమైన విఆర్సిని మంత్రి నారా లోకేష్ ప్రారంభించారని ఎన్సిసి సిబ్బంది, తన కుమార్తె విఆర్సిని అద్భుతంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఆర్ఎస్ఆర్ స్కూల్ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దత్తత తీసుకున్నారని, విఆర్‌సి కంటే అద్భుతంగా ఆర్ఎస్ఆర్ పాఠశాలను తీర్చిదిద్దుతారని వారు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఈ స్కూల్ సిద్ధంగా ఉంటుందని, అదేవిధంగా డిఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ మూలాపేట స్కూల్‌ను దత్తత తీసుకొని ఆధునీకరణ పనులు చేపడుతుందన్నారు. అంతకుముందు నగరంలోని 16వ డివిజన్ జగదీష్ నగర్‌లో 25 లక్షలతో ఎండ్ టు ఎండ్ రోడ్డును పరిశీలించారు. అనంతరం 15వ డివిజన్లో బాలాజీ నగర్‌లో కాలువ పూడిక తీత పనులను స్వయంగా పరిశీలించారు.. అదేవిధంగా ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సంబంధించిన కరపత్రాలను ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నందన్, డీఈఓ బాలాజీ రావు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్లు శ్రీకాంత్ రెడ్డి, సుజాత, బీసీ బాబు, స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ సురేష్, డివిజన్ క్లస్టర్లు శ్రీనివాసులు నాయుడు, బాలాజీ, ప్రెసిడెంట్లు సాయిరాం, పెంచల్ చౌదరి, ప్రవీణ్ శంకర్, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## విడవలూరులో ప్రసన్నకు బిగ్‌షాక్

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై నోరుపారేసుకున్న వైసిపి నేత ప్రసన్న పేరెత్తితేనే రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సమాజం మండిపడుతుంది. తన డర్టీ కామెంట్స్‌తో పార్టీ ఇయర్స్ పొలిటికల్ ఇమేజ్ డ్యామేజ్ అవడమే కాదు.. తాను ఆరు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన కోవూరు నియోజకవర్గంలో మహిళా నేతలు ప్రసన్నను ఛీకొట్టి ప్రశాంతమ్మ చెంతకు చేరుతున్నారు.**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండలం ఊటుకూరు పెద్దపాలెం గ్రామ సర్పంచ్ మేకల ప్రసన్న వైసిపికి రాజీనామా చేసి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి సమక్షంలో టిడిపిలోకి చేరడమే దానికి ప్రత్యక్ష ఉదాహరణ. తెలుగుదేశం నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి నెల్లూరులోని విపిఆర్ నివాసానికి చేరుకున్న సర్పంచ్ మేకల ప్రసన్న తన భర్తతో పోలయ్యతో కలిసి వేమిరెడ్డి దంపతులను, మంత్రి నారాయణను కలిశారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు సర్పంచ్ ప్రసన్న దంపతులకు తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల ప్రసన్న మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రశాంతమ్మను కించపరుస్తూ అసభ్యకరంగా మాట్లాడిన ప్రసన్న తీరు పట్ల ఓ మహిళాగా తనను కలచి వేసిందన్నారు. ప్రసన్న హేయమైన మాటలకు నిరసనగా మహిళలను అగౌరవపరిచే వ్యక్తి నాయకత్వంలో పని చేయడం ఇష్టం లేక వైసిపికి రాజీనామా చేసి ప్రశాంతమ్మ సమక్షంలో టిడిపిలో చేరుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వపరంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా తమ సొంత నిధులు వెచ్చించి ప్రజలను ఆదుకుంటున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ నాయకత్వంలో పనిచేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో ఊటుకూరు పెద్దపాళెం నాయకులు మీనంగారి తిరుపతయ్య, సున్నపు పాపారావు, మీనంగారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగంలో కొత్త చరిత్ర

*(మొదటి పేజీ తరువాయి)*

సినీనటుడు మోహన్ బాబు కుమార్తె మంచు లక్ష్మి ముందుకు రావడం శుభపరిణామమన్నారు. సీఎస్ఆర్ నిధులు అందించే అవకాశం ఉన్న వారితో పాటు ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్న ప్రతి ఒక్కరూ గిరిజన కాలనీలను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. ముత్తుకూరు, టీపీ గూడూరు, వెంకటాచలం మండలాల్లో అత్యంత దయనీయ స్థితిలో 10 గిరిజన కాలనీలను గుర్తిస్తున్నామన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీలతో పాటు ఇతర పరిశ్రమల సహకారంతో గిరిజనుల జీవితాల్లో వెలుగులు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆ గిరిజన కాలనీల్లో తాగు నీరు, సోలార్ పవర్, విద్యావసతులు తదితర సౌకర్యాలు కల్పించబోతున్నామని తెలిపారు. ప్రభుత్వం రొటీన్‌గా చేసేవి కాకుండా ప్రత్యేకంగా ఏమి చేయగలమో పరిశీలిస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.6.15 కోట్లతో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర కిట్లు 22149 మంది విద్యార్థులకు అందజేశామన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా 32,606 మంది విద్యార్థులకు రూ.48.90 కోట్లు అందించామన్నారు. ఎంత మంది పిల్లలుంటే అంత మందికి రూ.13 వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. పథకాలకు కూడా జగనన్న, రాజన్న తరహాలో కాకుండా ఆదర్శప్రాయుల పేర్లను పెట్టి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నాన్ని మా ప్రభుత్వం చేస్తోందన్నారు. అందులో భాగంగానే విద్యామిత్ర కిట్ల పథకానికి సర్వేపల్లి రాధాకృష్ణ, మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబుల నాయకత్వం.. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. రాజకీయ నాయకుడంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజల కోసం ఏమి చేయగలమని తపించాలని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగించాలన్నారు. కానీ వైసీపీ నేతల ధోరణి వింతగా ఉంది.. అధికారంలో ఉన్నప్పుడు అడ్డంగా దోచుకోవడం, అధికారం కోల్పోయాక మంచి పనులకు అవరోధాలు సృష్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. జగన్ రెడ్డి స్టేట్మెంట్లు, వారి ఛానెల్‌లో వార్తలు చూసినా రాష్ట్రం నాశనమైపోవాలనే వారి దుర్బుద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రం అప్రదిష్టపాలు కావాలని, ప్రజలు అశాంతిగా ఉండాలని, అప్పుడు వైసీపీ అధికారంలోకి రావాలని, ఇవే వారి ఆలోచనలన్నారు. రాష్ట్రం, ప్రజలు ఎటుపోయినా వారికి సంబంధం లేదు.. మళ్లీ అధికారంలోకి రావాలని, అడ్డంగా దోచుకోవాలనేవే వారి లక్ష్యాలన్నారు. వైసీపీ పాలనలో జరిగిన మద్యం స్కామ్ దేశంలోనే ప్రకంపనలు సృష్టిస్తోందని, మైనింగ్ స్కాములూ అంతేస్థాయిలో ఉన్నాయన్నారు. దోపిడీకి కాదేది అనర్హమంటూ ఐదేళ్లూ చెలరేగిపోయారన్నారు. సర్వేపల్లిలో అనేక పరిశ్రమలు ఉన్నాయని, వాటి సీఎస్ఆర్ నిధులు తెచ్చి ప్రజలకు మంచి చేయాలనే ప్రయత్నమే జరగలేదన్నారు. ఐదేళ్లూ అరాచకలు.. దోపిడీలు, కక్షసాధింపులకు పరిమితమయ్యారన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఎస్ఈఐఎల్ (సెంబ్ కార్ప్) కంపెనీ ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వసతుల కల్పనకు రూ.1.90 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. 18 వేలకు పైగా జనాభా కలిగిన ముత్తుకూరు మేజర్ పంచాయతీని అదానీ కృష్ణపట్నం పోర్టు దత్తత తీసుకుందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన పాపాలకు ఇప్పుడు ఫలితం అనుభవిస్తున్నారన్నారు. తనపై 18 అక్రమ కేసులు బనాయించారని, ఆయన పెట్టించాడని అక్రమ కేసులు పెట్టించాల్సిన అవసరం మాకు





లేదన్నారు. ఒక్కటి కూడా తప్పుడు కేసు లేదని, ప్రజలకు అంతా తెలుసు అని, పైనుంచి భగవంతుడు చూస్తున్నారన్నారు. నాకు బయట ఉన్నా జుట్టు, గడ్డం నెరసిపోతోంది.. నా బ్రోకు మాత్రం మరింత నల్లగా మారుతోంది.. ఆ రహస్యమేంటో అన్నారు. 57 రోజులు విహారయాత్ర, 45 రోజుల జైలు యాత్రతో సినిమా 100 రోజులు పూర్తి చేసుకుందన్నారు. ఏ తప్పు చేయని మా మనుషులు 50 మందికి పైగా అక్రమ కేసులతో జైళ్లకు వెళ్లారు.. పాపాలు చేసిన వాళ్లు ఈరోజు ఫలితం అనుభవిస్తున్నారని పేర్కొన్నారు.

# విజయవంతంగా ముగిసిన రొట్టెల పండుగ







**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు బారాషహీద్ దర్గాలో ఐదు రోజులపాటు నిర్వహించిన రొట్టెల పండుగ విజయవంతంగా ముగిసింది. ఈనెల 6న మొదలైన పండుగ 10వ తేదీ గురువారం వరకు ఘనంగా జరిగింది. పండగకు మూడు రోజుల ముందు నుంచే భక్తుల రాక ప్రారంభం కాగా, సుమారు 10 లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, వివిధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. పండుగకు ముందు నుంచే మంత్రులు నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించడం.. సమర్ధవంతంగా పనిచేసే దర్గా కమిటీ చైర్మన్ ఖాదర్ బాషా, కమిటీ సభ్యులను నియమించి నిరంతరం పర్యవేక్షించడం రొట్టెల పండుగ విజయవంతం కావడానికి ప్రధాన కారణాలు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం.. కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

### పరిశుభ్రతకు పెద్దపీట

దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించగా ఈ ఐదురోజుల్లో 5 వేల మందికి పైగా సిబ్బంది మూడు షిఫ్ట్‌లలో పని చేశారు. దర్గాలో ఏ రోడ్డు చూసినా అద్దంలా మెరిసిపోతూ పరిశుభ్రంగా కనిపించాయి. దర్గా ఆవరణంలో ఎప్పటికప్పుడు చెత్త తొలగించడానికి వాహనాలు నిరంతరం పని చేశాయి. మరుగుదొడ్ల వద్ద ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యర్ధాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా తరలించారు. స్నానపు గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఘాట్ పరిసర ప్రాంతాలను అనునిత్యం బ్లీచింగ్, ఫినాయిల్ చల్లుతూ పరిశుభ్రంగా ఉండేలా కార్మికులు చురుగ్గా పనిచేశారు. దర్గాకు విచ్చేసిన వివిధ ప్రాంతాల భక్తులు పారిశుధ్య కార్మికుల శ్రమకు సలాం చేశారు.

### పోలీసు కంట్రోల్ రూం సేవలు భేష్

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకున్నారు.

### నిరంతరం వైద్య సేవలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందించారు.

### అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచి 5 రోజులు అప్రమత్తంగా వుంటూ పనిచేశారు.




### భక్తులందరికీ అన్నదానం

రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు నిరంతరం అందించారు.







# వీపీఆర్ పేరు చెబితే చాలు.. ప్యాంట్ తడిచిపోతోంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సభ్య సమాజం తలదించుకునేలా కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు వైసీపీ నీచ సంస్కృతికి నిదర్శనమని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశాంతిరెడ్డిపై నీచపు మాటలు మాట్లాడిన దాన్ని వెనకుండి ప్రోత్సహించిన అనిల్ కుమార్ యాదవ్‌లను మహిళా లోకం చీదరిచుకుంటోందని దుయ్యబట్టారు. విపిఆర్ పేరు చెబితేనే వారికి ప్యాంటు తడిచిపోతోందని ధ్వజమెత్తారు. అనిల్ కుమార్ యాదవ్ ఒక టపాస్ బాలు లాంటి వ్యక్తి అన్నారు. సమాజంలో సిగ్గు ఎగ్గు లేకుండా జీవిస్తున్న వ్యక్తులు, బూతుల రాజకీయానికి కేరాఫ్ అడ్రస్ ప్రసన్న కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ అని విమర్శించారు. గతంలో ఎంపీ వేమిరెడ్డి దంపతుల కాళ్లు పట్టుకొని డబ్బులు దండుకున్న చరిత్ర మర్చిపోవద్దని హెచ్చరించారు. జైలుకు వెళుతున్న నాయకులకు పిలిచి మరి జగన్మోహన్ రెడ్డి టికెట్లు ఇస్తున్నాడని, అందుకే అనిల్ కుమార్, ప్రసన్న జైలుకు వెళ్లడానికి సిద్ధమవుతున్నారన్నారు. అనిల్ కుమార్ నెల్లూరు, పల్నాడులో అన్నిచోట్ల సున్నాతో పాతాళానికి చేరాడని, ఇప్పుడు నేదురుమల్లి రామ్‌కుమార్ గొంతు కోసేలా వెంకటగిరి కోసం ప్రయత్నిస్తున్నాడన్నారు. టికెట్ కన్ఫర్మ్ చేసుకోవడానికి ఈ దాడి గేమ్ ఆడారన్నారు. ఎంతో ఉన్నత స్థానంలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి గారి మీద తప్పుడు మాటలు మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన దాంట్లో తప్పేముంది అంటున్న అనిల్.. ఈ వ్యాఖ్యలను మీ ఇంట్లో ఆడవాళ్లు మహిళలకు చూపాలని సూచించారు. మీరు మాట్లాడిన మాటలకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా లోకం భగ్గుమందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి సొంత చెల్లిని ఏ విధంగా డామేజ్, చేసాడో ఈరోజు ప్రసన్నకుమార్ రెడ్డి కూడా అదే చేశాడన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక తాచుపాము లాంటి వ్యక్తి అని, అనిల్ కుమార్ మంత్రిగా చేసి ఒక్క అభివృద్ధి కూడా చేయలేదన్నారు. సర్వేపల్లి రిటైనింగ్ వాల్‌లో 110 కోట్ల అవినీతి చేసింది వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. దీనిపై కోర్టులో ఈరోజుకు కూడా పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. అనిల్, ప్రసన్నను నెల్లూరు ప్రజలు చెప్పులతో కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. త్వరలోనే జైలు జీవితం గడుపుతారని, చిప్పకూడు తింటారని జోస్యం చెప్పారు. అనిల్ కుమార్ యాదవ్‌కు కర్ణాటకలో టికెట్ ఇస్తారని, ప్రసన్నకుమార్ రెడ్డికి తమిళనాడులో టికెట్ ఇస్తారని ఎద్దేవా చేశారు. వీరి నోటి దూల వల్లే మొన్న ఎలక్షన్లో వైసిపి పదికి పది సీట్లు కోల్పోయిందన్నారు. వీరి ప్రవర్తన ఇలాగే ఉంటే భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డి 1 సీటుకే పరిమితం అవుతారన్నారు. కావున మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సిద్దు సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్సి రమణారెడ్డి, సాయి కృష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు కనకేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి దేశ భవిషత్తు

**విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దండి**

**చదువు సంధ్యలతో పాటు సంస్కారం ముఖ్యం**

**టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని బంగారు భవిషత్తుకు బాటలు వేసుకోండి**

**భావి పౌరుల భవిషత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా శ్రద్ధ చూపాలి**

**చంద్రబాబు నాయుడు విజన్ 2047 దార్శినికత, పాలనా దక్షతను ఆదర్శంగా తీసుకోండి**

**నారా లోకేష్ విద్యా శాఖ బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు మెరుగయ్యాయి**

**మెగా టీచర్ - పేరెంట్ మీట్ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉచిత విద్యతో పాటు నాణ్యమైన భోజనం, స్టడీ కిట్స్, తల్లికి వందనం లాంటి ఆర్థిక ప్రోత్సాహాలతో విద్యా రంగాన్ని బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మెగా టీచర్ - పేరెంట్ మీట్‌లో ముఖ్య అతిధిగా పాల్గొనేందుకై విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఎస్కేఆర్ఎస్, డీఎల్ఎన్ఆర్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గతంలో నాలుగైదు క్లాసులకు ఒకే ఉపాధ్యాడుంటే నారా లోకేష్ విద్యా శాఖ బాధ్యతలు చేపట్టాక క్లాస్‌కు ఒక టీచర్ విధానం ప్రవేశ పెట్టారన్నారు. విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు.. తల్లితండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లలకు చదువు సంధ్యలతో పాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల భవితవ్యాన్ని నిర్ణయించేది నైతిక విలువలెనన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలెజిన్స్ ప్రపంచాన్ని శాసిస్తున్న ఈ రోజులలో టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని బంగారు భవిషత్తుకు బాటలు వేసుకోవాలని ఆమె విద్యార్థులకు హితోపదేశం చేశారు. చంద్రబాబు నాయుడు విజన్ 2047 దార్శినికత, పాలనా దక్షతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పిల్లలకు బాల్యం నుంచే నైతిక విలువలు నేర్పాలని ఆమె పేర్కొన్నారు. చదువులో రాణించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ ఛైర్మెన్ యారటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మి కాంతమ్మ, తాళ్ల వైష్ణవి, చీర్ల ప్రసాద్, రాచూరి సత్యం, కళాశాల సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురు ఆశీర్వాదాలు కోసమే గురు పౌర్ణమి

**దేశం ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**లలితా భరద్వాజ దత్త పీఠాధిపతి మహేష్ స్వామి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** హిందూ ధర్మంలో గొప్ప విశేషం ఏమిటంటే ఆషాడ మాసంలో వచ్చే పౌర్ణమిని గురు పౌర్ణమి గా సంబోధిస్తూ ఆరోజున హిందూ దేవాలయా లు పీఠాధిపతులును గురువుగా భావించి గురు ఆశీర్వాదాలు పొందాలని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునివ్వడంతో ఆయన హిందువులకు బలమైన బాధ్యతను అప్పగించారని నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలంలోని లలిత గురుదత్త పీఠాధిపతి రామాయణం మహేష్‌స్వామి పేర్కొన్నారు. గురువా రం దత్తపీఠంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక వచనాలు తెలియజేశారు. అలాగే మన రాష్ట్రానికి బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన ఎంవిఎస్ఎన్. మాధవ సారథ్యంలో కలసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. నెల్లూరుకు చెందిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి.. తమ ఆశ్రమానికి దత్త పీఠాని కి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి గురు ఆశీర్వాదాలను పొందడం అత్యంత శుభపరిణామమన్నారు. ఒక మహిళగా తనవంతు రాజకీయ సామాజిక సేవ చేస్తున్నారని ఆమెను ప్రశంసించారు. ఈ సందర్భంగా కందికట్ల రాజేశ్వరి.. మహేష్‌స్వామిని సత్కరించారు. తరువాత ఆయన కూడా ఆమెను సత్కరించే ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఘట్టమనేని అరుణ్ కుమార్, చక్రాల ఐశ్వర్యసాయి తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు ప్రజల ప్రేమాభిమానాలే.. నాకు కొండంత అండ

**గత ఐదేళ్ల కార్యకర్తల కష్ట ఫలితంగానే పార్టీ అధికారంలోకొచ్చింది**

**కష్టకాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తను ఆదుకుంటా.. ఎవరు నిరాశపడకండి**

**నీచ రాజకీయ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు**

**కోవూరు నియోజకవర్గ ప్రజలు అమ్మలా.. ఆదరించారు, అక్కలా తోడు నిలిచారు**


**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నీచ రాజకీయాలు చేసే వైసిపి నేత ప్రసన్నకు కోవూరు ప్రజానీకం తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధ్వజమెత్తారు. సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆమె ఇందుకూరుపేట మండలం రావూరు, పున్నూరు గ్రామాలలో పర్యటించారు. ఇంటింటికెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు నెరవేర్చిన ఎన్నికల నాటి హామీలను ప్రజలకు వివరించారు. రోడ్లు, డ్రైన్లు, ఇళ్ళు, పెన్షన్లు కావాలని ప్రజల విన్నపాలను ఓపిగ్గా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఊరికి అభివృద్ధిని ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో ఇవ్వనంత మొత్తాన్ని అవ్వా తాతలకు పెన్షన్‌గా అందచేస్తున్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్ మొత్తాన్ని రెట్టింపుతో పాటు దీపం 2 ద్వారా ప్రతి ఏటా ఉచితంగా 3 గ్యాసు సిలిండర్లు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ 15 వేలు అందిస్తూ తల్లిదండ్రులకు పిల్లల చదువుల ఆర్థిక భారం తగ్గిస్తున్నామన్నారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు వెల్లడించారు.



**కష్టకాలంలో కోవూరు అక్క చెల్లెళ్ళు అండగా నిలిచారు**

పార్టీ ప్రతిపక్షంలో ఉన్నపుడు జెండా మోసిన కార్యకర్తలను ఆదుకుంటానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. కార్యకర్తల కష్ట ఫలితంగానే తాను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచానని, ఏ సమస్య ఉన్నా తనతో నేరుగా చెప్పాలని, ఎవరూ నిరాశ చెందవద్దని కోరారు. ప్రసన్న అనుచిత వాఖ్యల సందర్భంగా ఓ అమ్మలా.. ఓ అక్కలా.. కోవూరు ప్రజలు తనకు అండగా నిలిచారన్నారు. కోవూరు ప్రజల ఆదరాభిమానాలే తన బలమన్నారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి వాగ్దానం అమలు చేస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు హామీ యిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి, సీనియర్ నాయకులు చెంచుకిషోర్ యాదవ్,. కృష్ణ చైతన్య, స్థానిక నాయకులు బాలబొమ్ము వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బాలబొమ్ము రమేష్, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చెముడుగుంట జెడ్పీహెచ్‌స్‌లో ఆత్మీయ సమ్మేళనం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని చెముడు గుంట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంగా మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఫోటోబూత్ ఏర్పాటు చేసి తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆనందంగా ఫోటోలు దిగారు. తరవాత తల్లిదండ్రులను వారి పిల్లల తరగతుల గదుల్లోకి ఆహ్వానించి, విద్యార్థుల బోధన, ప్రవర్తన, ఆరోగ్య సంబంధిత విషయాలపై ఉపాధ్యాయులు సమగ్ర సమాచారం అందించారు. తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. 11 గంటలకు ప్రధాన వేదికపై ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ రాములమ్మ, విద్యా కమిటీ ఛైర్మన్ భార్గవి, పాఠశాల దాతలు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధిపై నివేదికను సమర్పించి ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను వివరించారు. "తల్లికి వందనం" కార్యక్రమంలో విద్యార్థులు తల్లుల పాదాలకు పుష్పాభివందనంతో తమ కృతజ్ఞతను తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రదానం, మొక్కల పంపిణీ నిర్వహించగా, తల్లులకు మొక్కల సంరక్షణ బాధ్యత విద్యార్థులు చేపట్టారు. ఉపాధ్యాయులు రాజేశ్వరి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# శ్రీ సరస్వతీ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల సమావేశం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియంఉన్నత పాఠశాల నందు గురువారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం వేడుకగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల వ్యవస్థాపకులు పీవీ కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు బిడ్డల చదువు సంస్కారం విషయంలో పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలల్లో చదివించేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాల్సి ఉంది. సమయానికి భోజనం చేసే విధంగా చూస్తూ వారి ఆరోగ్యాన్ని ప్రతినిత్యం గమనిస్తూ శ్రద్ధగా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు అదేవిధంగా నాడు పాఠశాలలో విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలిగే వారిని నేడు విద్యార్థులు దారి తప్పుతున్నారన్నారు దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించి తమ బిడ్డలను సరైన మార్గంలో నడిచే విధంగా చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అలాగే మార్కులు ప్రామాణికంగా తీసుకోకుండా విద్యార్థి జ్ఞానంపై అతని మేధస్సును అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఈనాడు ఉందన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫోనుఅంకిరెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల స్థాపించి సుమారు 25 సంవత్సరాలు అవుతుందని అప్పటినుండి ఎంతో శ్రమపడి విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు మా పాఠశాల విద్యార్థులు నేడు ఎంతోమంది ఉన్నత స్థాయిలో ఉత్తమంగా ఉద్యోగాలను నిర్వహిస్తూ తమ జీవితాలను సుఖమైన గడుపుతున్నారన్నారు తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల కోపతాపాలు చూపకుండా ప్రేమానురాగాలతో దగ్గర తీసుకొని వారిలో తల్లి ప్రేమను పెంచాల్సిన అవసరం ఉందన్నారు బిడ్డ ఎలాంటి దారి తప్పుతున్న వైనాన్ని గమనిస్తూ తమదైన శైలిలో ముచ్చుకోకుండా మంచితనంతో మనసును మార్చాలన్నారు పాఠశాలలో అతని పాఠ్యాంశాలలో మార్పులు తగ్గినప్పటికీ అతని యొక్క మానసిక పరిస్థితిని అర్థం చేసుకొని కోపాన్ని చూపకుండా నేర్పరితనంగా అర్థమయ్యే విధంగా తదుపరి చదువుపై దృష్టి పెట్టే విధంగా చెప్పాలన్నారు అప్పుడే విద్యార్థి తల్లిదండ్రులు పట్ల ప్రేమానురాగాలు కలిగి నియమా బద్దంగా ఉంటారన్నారు అలాంటి విద్యార్థులే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు తదుపరి తల్లిదండ్రులు పాఠ్యాంశాల ఉపాధ్యాయులతో తమ పిల్లల స్థితిగతులను గురించి చర్చించారు పిల్లవాడు చదువులో పెద్దగా ఉండేలా క్రమశిక్షణగా మెలిగేలా చూడాలని తెలిపారు పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులుగా పాదాలకు పిల్లలు చల్లి పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు అదేవిధంగా అమ్మకు మొక్క అను కార్యక్రమంలో భాగంగాపిల్లల చేత తల్లిదండ్రులకు ఒక్క మొక్కను అందజేయించారు ఈ మొక్కను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన అవసరం ఉందన్నారు అందుకు కారణం ప్రస్తుతం పరిస్థితుల్లో వాతావరణంలో సమతవ్యం లోపిస్తుందని దానిని పూడ్చేందుకు ప్రతి మనిషి ఒక మొక్క నాటాలని ఆ మొక్కలను అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, టీచర్స్ మీటింగ్ ను గురువారం స్థానిక రుద్రకోట జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకి విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రతి విద్యార్థి వారు చదువుతున్న క్లాసులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి యొక్క ప్రోగ్రెస్ ను ఉపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చదువుకోవాలని ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం తల్లికి వందనం అమలు చేసిందని విద్యార్థులు ఒక లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదువుకొని తమ తల్లిదండ్రులు తమ మీద పెట్టుకున్నా నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా అలాగే చదువుకున్న పాఠశాలకు మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు. అలాగే గురువులు దైవంతో సమానమని గురువులు చూపిన మార్గంలోనే విద్యార్థులు నడవాలని వారు సూచించారు. తల్లిదండ్రులకు విద్యార్థిని ఏ విధంగా స్కూలుకు పోవునప్పుడు వచ్చినప్పుడు గమనించాలని తెలిపారు అనంతరం విద్యార్థులకు చెట్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులతో కలిసి సరస్వతి దేవి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ పరిస్థితుల్ని గమనించిన ఎమ్మెల్యే స్కూల్లో వాటర్ ప్లాంట్ కోసం 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జడ్పీలో పలు వురికి పదోన్నతులు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పదోన్నతి ఉత్తర్వులు గురువారం జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈవో మోహన్ రావులు అందజేశారు. జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో 5 మంది సీనియర్ సహాయకులకు పరిపాలనాధికారులుగా పదోన్నతి ఉత్తర్వులను జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ, జడ్పీ సీఈవో జే మోహన్ రావు చేతుల మీదుగా అందచేశారు. పిఎస్ఆర్ ఆంజనేయులు సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ దుత్తలూరు నుండి పరిపాలనాధికారి, మండల ప్రజా పరిషత్ వింజమూరుకు, ఆర్‌సిసి వర్మ సీనియర్ సహాయకులు ఐటిడిఏ ఆఫీస్ నెల్లూరు నుండి పరిపాలనాధికారి, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంకు, సిహెచ్ అమృతవాణి సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ చిల్లకూరు నుండి పరిపాలనాధికారి, మండల ప్రజా పరిషత్ ఓజిలికి, ఎం.వీర కుమార్ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ తోటపల్లిగూడూరు నుండి పరిపాలనాధికారి, మండల ప్రజా పరిషత్ దొరవారిసత్రంనకు, జే.రాజశేఖర్ సీనియర్ సహాయకులు మండల ప్రజా పరిషత్ కొండాపురం నుండి పరిపాలనాధికారి, మండల ప్రజాపరిషత్ వరికుంటపాడునకు బదిలీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్లు

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కాలేజీల ఎంపిక కొరకు వెబ్ ఆప్షన్లు సౌకర్యం ఈనెల 12వ తేదీ వరకు ఉంటుందని పొదలకూరు వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ప్రసన్న రాజేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు, మూడు సంవత్సరాల పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశానికి కాలేజీల ఎంపిక కొరకు ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు ఆన్లైన్లో ఆప్షన్ల సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, మరియు విత్తన సాంకేతిక పరిజ్ఞానం డిప్లమో కోర్సులకు సంబందించి ఆన్లైన్లో వెబ్ ఆప్షన్లు అవకాశం అందుబాటులో ఉందన్నారు. నెల్లూరు జిల్లా పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

# చిన్న గోపవరంలో 162 ఎస్సీ, ఎస్టీ బోగస్ కార్డులు

- రూ.55 లక్షలు ఉపాధి పనుల అవినీతి
- 6మంది సిబ్బందిపై శాశ్వత విధుల నుంచి తొలగింపు
- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యుడు కొప్పాల రఘు



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నెల్లూరు జిల్లాలో జరుగుతున్న దోపిడి అవినీతి అక్రమాలపై నిరంతరాయంగా పోరాటం చేస్తున్న జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు.. నిజ నిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పాల రఘు. కో కన్వీనర్ ఎం.కళ్యాణ్ సుందర్‌లు గురువారం మాట్లాడుతూ.. కలువాయి మండలం ఉపాధి హామీ పనులను నిర్వహించే 6 మంది సిబ్బందిని తొలగించడం ప్రభుత్వం చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. ఎట్టకేలకు స్పందించిన డ్వామా పీడీ గంగ భవాని కలువాయి మండలం, చిన్న గోపవరం గ్రామంలో జరిగిన ఉపాధి పనుల అవినీతిలో 55,856,82 లక్షలు స్వాహా చేసినట్లు సోషల్ అడిట్ లో తేలిన విషయంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ లో ఉన్న 6 మంది సిబ్బందిని పూర్తిగా విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలపడం ఆశాస్పదమన్నారు. జిల్లా డ్వామా పిడి చిన్న గోపవరం గ్రామంలో ఉపాధి హామీ పనులలో పూర్తిగా విచారణ అనంతరం అవినీతి జరిగింది వాస్తవమని రుజువు కావడంతో మొదటిగా ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్ రెడ్డి, 2. కంప్యూటర్ ఆరేటర్ రాజేష్ 3. టెక్నీకల్ అసిస్టెంట్ ప్రసన్న 4.వెంకటేశ్వర్లు 5.ప్రసాద్ 6.ఇన్‌చార్జ్ ఈసి శీనయ్యలను విధుల నుంచి పూర్తిగా తొలగించడం జరిగిందని పత్రిక ముఖంగా తెలిపిన సమాచారంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న మరో ఇద్దరు ఏపీవోలు పేర్లను మీడియా ద్వారా ప్రజలకు తెలియ పరచక పోవడంపై తీవ్ర విమర్శలకు దారితీస్తుందని తెలిపారు. నోరులేని మేకలను బలిస్తారే తప్పు.. పులులను సింహాలు కాదనే సామెత ఇక్కడ మరోసారి రుజువు చేసిన జిల్లా డ్వామా అధికారులు.. గత 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఒక చిన్న గోపవరం గ్రామంలోనే 162 ఎస్సీ ఎస్టీ బోగస్ జాబ్ కార్డులను గుర్తించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎంజిఎన్ఆర్ఈజి ఏ స్టేట్ చీఫ్ విజిలెన్స్ అధికారి 09.12.2024న జారీ చేసిన ఆదేశాల మేరకు 8మంది సిబ్బంది కలిసి అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారించి.. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇచ్చిన రిపోర్టులో అదనపు ప్రోగ్రామ్ అధికారి మురళీ మోహన్ రావు కలువాయి మండల అదనపు ప్రోగ్రామ్ అధికారిడి సుబ్బారాయుడు అనే ఈ ఇద్దరు ఏపీఓలను కాపాడు కోవడంలో అప్పటి కలువాయి మండలం ఇన్చార్జి ఎంపీడీవో నరసింహులు వారి పేర్లు ఫిర్యాదులో తొలగించి పైన పేర్కొన్న 6 మంది సిబ్బందిపై ఎఫ్ఐఆర్ నెం. 107/2024న కింద క్రిమినల్ కేసులు నమోదు చేయించడం జరిగిందని ఈ విషయంపై 6 మంది సిబ్బందిలో కొందరు మాత్రమే హైకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు పొందారని తెలిపారు. అప్పటి మండల ఎంపీడీవో నరసింహులు ఎస్సీ కులానికి చెందిన వారిని వారి ఫిర్యాదును పై తెలిపిన ఎస్సీ, ఎస్టీ బోగస్ జాబ్ కార్డుల విషయంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నేషనల్ ఎస్సీ కమిషన్ వారికి ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు నెంబర్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఉపాధి హామీ పనుల అవినీతిపై నిజనిర్ధారణ కమిటీ జిల్లా బృందం ప్రజా సమస్యల పరిష్కారం వేదిక నందు చేసిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ వారు ఆర్సీ నం. 57/మీకోసం/2025, తేదీ 12.06.2025న నిజనిర్ధారణ జిల్లా కమిటీకి ఇచ్చిన నివేదికలో జిల్లా మొత్తం మీద 14 మండలాల్లో 6.2 కోట్ల రూపాయలు మేర అవినీతి నిర్ధారించినట్లు, 160 మంది సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు నోటీసులు జారీ చేశామని తెలపడం విశేషం. మిగతా అవినీతి అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని వారి నివేదికలో వివరణ ఇవ్వడం జరిగిందని కొప్పాల రఘు వివారించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంజిఎన్ఆర్ఈజిఈఏ స్టేట్ చీఫ్ విజిలెన్స్ అధికారి రిపోర్ట్ ను పరిగణంలోకి తీసుకొని చిన్న గోపవరం గ్రామంలో జరిగిన అవినీతిలో మరో సారి విచారణ జరిపి ఏపీవోలుపై కూడా క్రిమినల్ కేసు నమోదు చేసి వారిని విధుల నుండి శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. నిజనిర్ధారణ కమిటీ సభ్యుల సహకారం, పత్రిక, మీడియా సహకారం, ఉన్నత స్థాయి అధికారుల సహకారంతో తొలి పోరాట ఫలితమే ఈ మార్పుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ కార్యవర్గ సభ్యులు శేషం సుదర్శన్, పి.చిన్న అంజిల్, టి.విజయమ్మ, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేట మండలంలో మెగా పిటిఎం సమావేశం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలోని 54 పాఠశాలల్లో గురువారం మెగా పిటిఎం 2.0 సమావేశాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు చాలా చక్కగా నిర్వహించారు పాఠశాలల్లో పండగ వాతావరణాన్ని ఏర్పాటు చేశారు తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు అన్ని పాఠశాలలో కూడా తల్లిదండ్రులకు సన్న బియ్యంతో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించడం జరిగినది ఏఎస్ పేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనుముసముద్రం మెయిన్ పాఠశాలలకు పూర్వ విద్యార్థి గ్రామ నాయకులైనటువంటి పులిమి సుధాకర్ రెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు స్వీట్స్ అందజేయడం జరిగినది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిరమణ యందు పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు కంచర్ల శ్రీధర్ నాయుడు కొంత సొంత నిధులు వెచ్చించి ఘనంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడానికి దోహదపడినారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారులు పలు పాఠశాల పరిశీలించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమం పూర్తిచేయడం జరిగిందని ఎంఈఓ-1 జ్యోతి, ఎంఈఓ-2 డి.సాయి ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి దోహదపడినటువంటి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్‌లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ నందు గురువారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య బంధాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో ఒక పరివర్తనాత్మక చొరవ ఈ కార్యక్రమం బహిరంగ సంభాషణను రూపొందిస్తుందని విద్యార్థుల అభివృద్ధి విద్యా పనితీరు, మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి సహకర ప్రయత్నాలను అనుమతిస్తుంది. కావున సమావేశం కేవలం చర్చ కంటే ఎక్కువ, తల్లిదండ్రులు తమ పిల్లల పురోగతిపై అంతర్దృష్టిని పొందే ఉపాధ్యాయుల విలువైన అభిప్రాయాన్ని పంచుకునే, విద్యార్థులు రాణించడానికి ప్రేరణ పొందే వేదిక ఇది. పిల్లల తల్లిదండ్రులు టీచర్స్ మీటింగ్లో పాల్గొనడం ద్వారా అన్ని వాటాదారులు కలిసి విద్య, వ్యక్తిగత వృత్తికి సహాయక వాతావరణాన్ని సృష్టించడానికి పనిచేస్తుంది ప్రసంగాలు, వాటి ప్రాముఖ్యతను వివరంగా అన్వేషిస్తుంది అని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు తెలిపారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ప్రభావితమైన మెగా పేటీఎం స్టూడెంట్స్ తెలుగు స్పీచ్, మెగాపేటియం స్టూడెంట్స్ ఇంగ్లీష్ స్పీచ్ నమూనాలను అందించడం జరుగుతుంది. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్య పురోగతి మరియు వ్యక్తిగత వృద్ధి గురించి చర్చించడం జరిగింది. సహాయక వాతావరణన్ని సృష్టించవచ్చని శాశ్వతం ముద్ర వేయడానికి మా నైపుణ్యంతో స్వచ్ఛమైన విద్యను పిల్లలకు అందించడమే మా లక్ష్యం అని జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు తెలుపుతూ మెగా పేరెంట్స్ డే ప్రోగ్రాం ద్వారా సైదాపురం జడ్పీ హైస్కూల్ యందు పిల్లలు యొక్క తల్లిదండ్రులకు క్రీడా కార్యక్రమాలు, పిల్లలకు సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆట పోటీలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ సుప్రియ తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా కమిటీ చైర్మన్ కుంచం నీరజ, వైస్ చైర్మన్ గిరిబాబు, సైదాపురం సర్పంచ్ ఏందోటి శారద, ఎంఈఓ సుప్రియ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పిల్లలు పిల్లల తల్లిదండ్రులు ఇతరులు పాల్గొన్నారు

# జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూర్ గ్రామం పంచాయతీ నందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు పముజుల దశరథ రామయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలిగే వారని ,నేడు విద్యార్థులు దారి తప్పుతున్నారన్నారు. దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించి తమ బిడ్డలను సరైన మార్గంలో నడిచే విధంగా చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అలాగే మార్కులు ప్రామాణికంగా తీసుకోకుండా విద్యార్థి జ్ఞానంపై అతని మేధస్సును అర్థం చేసుకోవలసిన పరిస్థితి ప్రస్తుతం ఉందన్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రాపూరు చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు ఇంటర్మీడియట్ లో ఎంత రాణించగలిగితే భవిష్యత్తులో పై చదువులకు కూడా ఇది ఒక పునాది లాగా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే విధంగా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని కోరుకున్నట్లు తెలియజేశారు.అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థుల కానుక, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అలాగే తల్లికి వందనం పథకం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పి. ఓ మధు కిరణ్ మరియు అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని చామదల, బ్రాహ్మణ క్రాకలలో వేసి ఉన్న శిరిడి సాయినాథుని ఆలయాల్లో గురు పౌర్ణమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, గణపతి పూజతో వేడుకలు ప్రారంభం అయ్యాయి. అనంతరం పుణ్య వాహచాణం, బాబాకు క్షీరాభిషేకం సహస్రనామ పుష్పార్చనలు ప్రత్యే పూజలు మంత్రపుష్పం తీర్థ ప్రసాద వినయోగం తదితర పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చామదలలో ఉభయ కర్త ఆలయ వ్యవస్థాపకుడు వంటేరు హజరత్ రెడ్డి, సుమతి దంపతులు బ్రాహ్మణ క్రాకలో ఆలయ వ్యవస్థాపకురాలు జెడ్పిటిసి మెదరమెట్ల శివలీలలు వ్యవహరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణాల్లో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం సాయినాథుని రథోత్సవం, సంధ్య హారతి, పల్లకి సేవ కార్యక్రమాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చామాదలలో అన్నదాతలుగా వంటేరు నారాయణరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, అంజిరెడ్డి, రంగారెడ్డి, నర్సారెడ్డి, రఘురామిరెడ్డి, సోము శ్రీనివాసులు రెడ్డిలు వ్యవహరించారు.

## రామకృష్ణ రాధమ్మకు నివాళి : టీడీపీ నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మున్సిపల్ 27 వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు రామకృష్ణ సంతోష్ తల్లి గురువారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పట్టణ నాయకులు 27వ వార్డు నాయకులు టిడిపి సీనియర్ నాయకులు శ్రీహరి నాయుడు, మరియు బట్టేపాటి అశోక్, బత్తిన అయ్యల్ రెడ్డి, మాలకొండయ్య, ఏరియా వైద్యశాల కమిటీ మెంబర్ శివకుమార్ విట్స్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, వార్డ్ వైసీపీ నాయకులు కలికీ శ్రీనివాసులరెడ్డి ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని రుద్రకోటలో పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనయని పదో తరగతి, ఇంటర్మీడియట్ పాస్ ఆర్ ఫెయిల్ అయినా విద్యార్థులు, ఐటిఐ చదివిన విద్యార్థులకు ఈ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్ ప్రియా గురువారం తెలిపారు. కావలి చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## న్యాయం జరిగే వరకూ దీక్ష విరమించను : భాస్కర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** తనకు న్యాయం జరిగేంత వరకు ఆమరణ నిరాహార దీక్ష విరమించనని కావలి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ వార్డు సచివాలయం చెందిన వెల్ఫేర్ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. గురువారం ఆయన నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాంగణంలో రెండో రోజు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు న్యాయం జరిగే వరకు దీక్ష విరమించనని తెలిపారు. తన అక్రమ బదిలీ వెనుక కావలి మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ ఉన్నారని ఆయన ఆరోపించారు. కమిషనర్ అవినీతిని కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడంతో కమిషనర్ తనపై కక్ష సాధించి అక్రమంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీ కి బదిలీ చేసినట్లు భాస్కర్ ఆరోపించారు. తనకు న్యాయం జరిగేంత వరకు తాను పచ్చి మంచినీళ్లు కూడా తాగనని భీష్మించుకొని కూర్చున్నారు. కావలి మున్సిపల్ కమిషనర్ పై విచారణ జరిపించాలని భాస్కర్ డిమాండ్ చేశారు. కమిషనర్ అవినీతికి సంబంధించి తన వద్ద ఆధారాలు ఉన్నాయని భాస్కర్ తెలిపారు. భాస్కర్‌కు మద్దతుగా పలువురు కార్యదర్శులు సంఘీభావం తెలిపారు.

## చౌటపల్లి పాఠశాలలో పిటీఎం సమావేశం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ గ్రామ పంచాయతీలోని చౌటపల్లి ప్రాథమిక పాఠశాలలో మెగా పి.టి.యం సమావేశం పండుగ వాతావరణంలో జరిగింది. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు, అతిథులకు ఆ పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయురాలు గున్నం మమత బొకేలు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందిచాలని కోరారు. అతిథులుగా ఈ పాఠశాలలో గతంలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన బాల చెన్నయ్య, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మనోహర్, గున్నం మాధవరెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అజ్ఞానం అనే చీకటిని తొలగించేవాడే గురువు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అజ్ఞానం అనే చీకటనే తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే వాడే గురువు అని అదేవిధంగా ఆ జ్ఞాన జ్యోతి వెలిగేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర వహించాలని విశ్రాంతి డిఎం అండ్ హెచ్ఓ కే.మాశిలామని తెలిపారు గురువారం పాతూరు గంగమిట్ట నందలిఆనందలహరి పాఠశాలలో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ఎలా ఉండాలి ఏవిధంగా తన బిడ్డలను తీర్చిదిద్దుకోవాలో తెలియజేశారు బిడ్డలను మొదటి నుండి సక్రమమైన పద్ధతిలో నడిచే విధంగా తల్లిదండ్రులు సరైన సూచనలు అందజేయాలని తెలిపారు. అలాగే పాఠశాలల ఉపాధ్యాయులు అకుంఠిత దీక్షతో పిల్లల బంగరు భవిత పై నిరంతరం దృష్టి సారించి వారిని సత్ప్రవర్తనతో మెలిగేలా చూడడంతో పాటు పాఠశాల అభివృద్ధి కొరకు దాతల నుండి విరాళాలు సేకరించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు జూపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వస్తువులు కల్పిస్తూ చదువుపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి వారికి విద్యలో ఉత్తమ ఫలితాలు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు అలాగే పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు పి టీఎం దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ మాశిలమని పదివేల రూపాయల విలువైన ఆట వస్తువులను అందించారన్నారు అలాగే వెలుగోటి మధు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 100 ప్లేట్లను సుమారు 8 వేల రూపాయల విలువైన వాటిని అందజేశారన్నారు సూరం వీర భాస్కర్ రెడ్డి 3000 రూపాయల విలువైన




మంచినీటి డ్రమ్మును మరియు బహుమతులను అందించారని తెలిపారు గంగిశెట్టి రత్తయ్య 30 వేల రూపాయల వ్యయంతో స్టేజిపై రేకుల నిర్మాణాన్ని నిర్మిస్తానని తెలిపారు అలాగే పల్లాల కొండారెడ్డి జారుడుపల్ల ఉయ్యాల బల్ల ఏర్పాటుకు అయ్యే ఖర్చును భరిస్తానని తెలిపారు అన్నారు అలాగే కమిటీ వైస్ చైర్మన్ విజయలక్ష్మి మూడు ఫ్యానులు పాఠశాల కమిటీ చైర్మన్ కాజా వెంకటేశ్వర్లు 10 ట్యూబ్ లైట్లు కందవరపు కొండయ్య ఆరు కుర్చీలు కొండా వెంకటేశ్వర్లు ఒక బీరువాను గోనె కొండయ్య విద్యార్థులకు రెండు క్యారం బోర్డులు చిరుమామిళ్ల సురేష్ ఒక్క స్పీకర్ బాక్సో పాఠశాలకు బహుకరించినట్లు ఆయన తెలిపారు పాఠశాల అభివృద్ధికి దోహదపడుతున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో ఎంఈఓ మధుసూదన్ రెడ్డి స్థానిక ఎంపీటీసీ పల్లాల కొండారెడ్డి ఎస్ వీర భాస్కర్ రెడ్డి సీఎం ఖాజావలి కమిటీ వైస్ చైర్మన్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు కొండారెడ్డి శ్రీనివాసులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం పరిధిలోని ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల నందు గురువారం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా జరిగింది. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు కూడా చాలా అవసరమని ప్రతి ఒక్క బిడ్డకు నైతిక విలువలు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని ప్రిన్సిపల్ సమీరారెడ్డి తెలిపారు. మొదటగా ప్రిన్సిపల్ సమీరారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్య కుమారి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్పా ప్రభాకర్ రాజు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు పాలగిరి చిన్న అల్లురు రాజు,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి, మాజీ మండల ఉపాధ్యక్షులు రామిశెట్టి తిరుపతయ్య, సోమనబోయిన రాజశేఖర్ , మండల జనసేన నాయకులు భోగినేని కాశి రత్తయ్య, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నారిసెట్టి అల్లూరయ్య,హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు బిడ్డల చదువు సంస్కారం విషయంలో పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలల్లో చదివించేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాల్సి ఉందన్నారు. సమయానికి భోజనం చేసే విధంగా చూస్తూ వారి ఆరోగ్యాన్ని ప్రతినిత్యం గమనిస్తూ శ్రద్ధగా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సమీరారెడ్డి మాట్లాడుతూ గతంలో పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెలిగే వారని ,నేడు విద్యార్థులు దారి తప్పుతున్నారన్నారు. దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించి తమ బిడ్డలను సరైన మార్గంలో నడిచే విధంగా చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అలాగే మార్కులు ప్రామాణికంగా తీసుకోకుండా విద్యార్థి జ్ఞానంపై అతని మేధస్సును అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఈనాడు ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల కోపతాపాలు చూపకుండా ప్రేమానురాగాలతో దగ్గర తీసుకొని వారిలో తల్లి ప్రేమను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. బిడ్డ దారి తప్పుతున్న వైనాన్ని గమనిస్తూ తమదైన శైలిలో బిడ్డ మనసు మెచ్చుకోకుండా మంచితనంతో మనసును మార్చాలన్నారు. పాఠశాలలో అతని పాఠ్యాంశాలలో మార్పులు తగ్గినప్పటికీ అతని యొక్క మానసిక పరిస్థితిని అర్థం చేసుకొని కోపాన్ని చూపకుండా నేర్పరితనంగా అర్థమయ్యే విధంగా తదుపరి చదువుపై దృష్టి పెట్టే విధంగా చెప్పాలన్నారు. అప్పుడే విద్యార్థి ,తల్లిదండ్రులు పట్ల ప్రేమానురాగాలు కలిగి నియమాబద్ధంగా ఉంటారన్నారు. అలాంటి విద్యార్థులే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు పాఠ్యాంశాల ఉపాధ్యాయులతో తమ పిల్లల స్థితిగతులను గురించి చర్చించారు .పిల్లవాడు చదువులో పెద్దగా ఉండేలా క్రమశిక్షణగా మెలిగేలా చూడాలని తెలిపారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. తదుపరి కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులుగా పాదాలకు పిల్లలు పూలు చల్లి పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అదేవిధంగా అమ్మకు మొక్క అను కార్యక్రమంలో భాగంగా పిల్లల చేత తల్లిదండ్రులకు ఒక్క మొక్కను అందజేయించారు. ఈ మొక్కను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు కారణం ప్రస్తుతం పరిస్థితుల్లో వాతావరణంలో సమతవ్యం లోపిస్తుందని దానిని పూడ్చేందుకు ప్రతి మనిషి ఒక మొక్క నాటాలని ఆ మొక్కలను అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ సమీరారెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు ప్రత్యేకభోజనం : కౌన్సిలర్ సూరా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా గురువారం ఆత్మకూరులో మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ప్రత్యేక తరహాలో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బిసి హాస్టల్‌లో ఆయన విద్యార్థులకు స్వంత నిధులతో ప్రత్యేకంగా మాంసాహారభోజనాన్ని సమకూర్చి పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. పండుగసమయాల్లో విద్యార్థులు తమ ఇళ్ళలో సంతోషపడేలా ఉండాలన్న ఆలోచనతో భాస్కరరెడ్డి ఈకార్యక్రమం వినూత్నంగా నిర్వహించారు. ఈవిద్యార్థుల మధ్య మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదినోత్సవాన్ని ఆయన సంతోషంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆనం రామనారాయణరెడ్డికి సూరా భాస్కరరెడ్డి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి



ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో హాస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్ మమత, మున్సిపల్ కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్యయాదవ్, టిడిపి నాయకులు నాగులూరు చిన్నబ్బయ్య, శ్రీనయ్య, కళ్యాణ్, ఆనంద్‌లు పాల్గొన్నారు.

## బాధితుని కుటుంబానికి అండగా జనసేన, టీడీపీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు కాలి సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి అండగా ఉదయగిరి నియోజకవర్గ జనసేన పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు, యువనేత నిమ్మలపల్లి రామచైతన్య, టిడిపి యువనేత గంట అశోక్ లు నిత్యావసర వస్తువులు నగదు అందజేశారు. వివరాల్లోకెళితే మండల కేంద్రమైన జలదంకి ఎస్టీ కాలనీలో మంగళవారం రాత్రి పొట్లూరు శివ ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. సర్వస్వం కోల్పోయి ఆ కుటుంబం వీధిన పడింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన ఉదయగిరి నియోజకవర్గం నేత కొట్టే వెంకటేశ్వర్లు రామచైతన్య టిడిపి నేత గంట అశోక్ లు నిత్యావసర సరుకులు వంట సామాన్లు అందజేసి అండగా నిలిచారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జనసేన మండలఅధ్యక్షులు తోట మురళి, రఘు, వంశీ, రియాజ్, కళ్యాణ్, చెతన్య, నందు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ వెండర్స్ కమిటీ సభ్యులతో సమావేశం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ కార్యాలయంలో గురువారం స్ట్రీట్ వెండర్స్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. కావలి పట్టణంలో స్ట్రీట్ వెండర్స్‌గా వ్యాపారం చేసుకునే వారిని 3 కేటగిరిగా విభజించారు. ఒకటి గ్రీన్ జోను రెండు రెడ్జును మూడు అంబర్ జోన్‌గా విభజించడం జరిగిందని కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యంగా స్ట్రీట్ వెండర్స్ గా వ్యాపారం చేసుకునేవారు. వారి భవిష్యత్తుపై ప్రభుత్వం ఒక భరోసా కల్పించేందుకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. అలాగే స్ట్రీట్ వెండర్స్‌కి ఒక గుర్తింపు కార్డు కూడా ఇవ్వడం జరుగుతుందని తమ పిల్లలను వారి తల్లిదండ్రుల వలె స్ట్రీట్ వెండర్స్‌గా ఉండకూడదు అనే ఉద్దేశంతో వారిని పాఠశాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటవేయాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించి వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అరుంధతియవాడ రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోండి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకి అరుంధతివాడకు సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని, జలదంకి ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం నుంచి అరుంధతియ వాడ లోని మోడల్ పాఠశాల వరకు రోడ్డు నిర్మించేందుకు రెవెన్యూ అధికారులు సహకారం అందించాలని మాజీ ఎంపీటీసీ ఏగూరు మరియమ్మ భర్త చిన్న కొండయ్య తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌లో సమస్య పరిష్కరించాలంటూ తాసిల్దార్ కు అర్జీని అందజేశారు. వివరాల్లోకి వెళితే వందలాది కుటుంబాలు ఉన్న అరుంధతి వాడకు చిన్నచిన్న వీధులే శరణ్యం. పాఠశాల వద్ద చేతి పంపు నిర్మించి ఉంది. ఆ పంపు మరమ్మతుకు బోరు లారీ రావాలన్న వచ్చే పరిస్థితి లేక నిరుపయోగంగా మారింది. అంతేకాక అరుంధతియ వాడ నుంచి ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లాలన్న పలు మార్గాల గుండా వెళ్లాల్సి వస్తుంది. అంతా గ్రామనత్తమే అయినా కొంచెం ఆక్రమణలో ఉందని, ఆక్రమించిన వారికి కూడా గత ప్రభుత్వంలో ఇంటిని వేసిన స్థలం మంజూరు చేశారని, ఇటీవల సర్వేయర్ వచ్చి సర్వే చేశారని, ఎంపీడీవో కార్యాలయం వారు రోడ్డు నిర్మాణానికి తాసిల్దార్ కార్యాలయం నుంచి ఎఫ్ఎంబి రావాల్సి ఉందని వస్తే పనులు ప్రారంభిస్తామని చెబుతున్నారని అన్నారు. దయవుంచి ఎఫ్ఎంబి ఎంపీడీవో కార్యాలయానికి అందజేయాల్సిందిగా తాసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు : మంత్రి నారాయణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** చదువుకు పేదరికం అడ్డు కాదు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రావాలి. వారి పిల్లల చదువు, క్రమశిక్షణ గురించి తెలుసుకోవాలి. ఉపాధ్యాయులతో చర్చించాలి. ఉపాధ్యాయులు కూడా ఏ సబ్జెక్టులో పిల్లలు వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆ పిల్లల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి. ఇదే మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరం స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ హైస్కూల్లో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమానికి మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసమే రాష్ట్రవ్యాప్తంగా 45094 పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెండు కోట్ల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినట్లు చెప్పారు. విద్యా వ్యవస్థలో విద్యా శాఖ మంత్రి లోకేష్ అనేక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. చదువుకు పేదరికం అడ్డు కాదని, ఇందుకు తానే ఒక ఉదాహరణ అని నారాయణ చెప్పారు. ప్రభుత్వాలు కూడా విద్యకు చేయూతనిస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం నిధులను జమ చేసినట్లు చెప్పారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులందరూ కూడా తమ పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఇలాంటి సమావేశాల్లో తప్పకుండా పాల్గొని వారి పిల్లల పురోగతిని తెలుసుకుని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. రానున్న నాలుగేళ్లలో నెల్లూరు నగర రూపురేఖలు మార్చడమే తన లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి లోకేష్ చేసిన గొప్ప ఆలోచనే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ అని, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని చెప్పారు. లెర్నింగ్ ఎక్సలెన్సీ ఆఫ్ ఏపీ కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవలే మంత్రి నారాయణ గొప్పగా తీర్చి దిద్దిన వీఆర్ హైస్కూల్‌ను లోకేష్ ప్రారంభించారని, ఇదేవిధంగా తాను కూడా ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే ప్రధాన ఉద్దేశంగా తల్లిదండ్రుల సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు తమ బిడ్డల చదువుపై కొంత సమయం అయినా దృష్టి పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. తొలుత విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్, మ్యూజిక్ చైర్స్ ఆటల పోటీలు ఉల్లాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ నందన్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, ఎంఈఓ తిరుపాల్, హెచ్ఎం ఎస్ మధుసూదన్ బాబు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బాబు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


# పిల్లల బంగారు భవిష్యత్తు కోసం.. బడివైపు ఒక అడుగు



- లక్ష్యం ఉంటే పేదరికం చదువుకు అడ్డు కాదు..
- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఎమ్మెల్యే కాకర్ల

**కలిగిరి/వింజమూరు, మేజర్‌న్యూస్ :** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం. బడివైపు ఒక అడుగు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ పిలుపుమేరకు జరుగుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. అందులో భాగంగా గురువారం ఉదయగిరి నియోజకవర్గంలోని కలిగిరి మండలంలోని మోడల్ హైస్కూల్, వింజమూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదు అని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాలకు రావాలి.. వారి పిల్లల చదువు క్రమశిక్షణ గురించి తెలుసుకోవాలి. ఉపాధ్యాయులతో చర్చించాలి, ఉపాధ్యాయులు కూడా ఏ సబ్జెక్టులో పిల్లలు వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆ పిల్లల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయాలి. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి, ఇదే మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 45094 పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. సుమారు రెండు కోట్ల మంది విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారన్నారు. విద్య శాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యావ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుడుతూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిది అని తెలిపారు. త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కూడా తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ఇలాంటి సమావేశాల్లో తప్పకుండా పాల్గొని, వారి పిల్లల పురోగతిని తెలుసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు ముగ్గుల పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. వింజమూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ముందుగా సరస్వతిదేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఎంఈ ఓ మధుసూదన్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిహెచ్ మాలకొండయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, మండల కన్వీనర్లు బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, గూడా నరసారెడ్డి, పూసల వెంగప నాయుడు, వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన జనసేన కోఆర్డినేటర్, కొట్టే వెంకటేశ్వర్లు, జనసేన వింజమూరు మండల కన్వీనర్ బండారు సత్యనారాయణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల నారాయణరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్, వింజమూరు సీనియర్ నాయకులు, మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, కోడూరు నాగిరెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు, ముంతా శ్రీనివాసులు యాదవ్, దాట్ల రమేష్ రెడ్డి, గంగ పట్ల హజరత్, లేట్ జయన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుకలు.. అడవి పాలు..



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందజేయాల్సిన బూట్లు, బెల్టులు ఉదయగిరి పట్టణ శివారు ప్రాంతంలోని సీతారామపురం మార్గంలో గల అడవిలో గురువారం దర్శనమిచ్చాయి. గత ప్రభుత్వం జగనన్న విద్యాకానుకల పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బూట్లు, బెల్టులు అందజేసింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి పూర్తిస్థాయిలో విద్యార్థులకు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వం మారడంతో గోతాల్లో మూటకట్టి వందల సంఖ్యలో బూట్లు, బెల్టులు రహదారి పక్కనే ఉన్న ముళ్లపొదల్లో పడేశారు. అయితే గోతాలపై మర్రిపాడు మండలం కేజీబీవీ పాఠశాల అని రాసి ఉండడంతో ఎవరో వాహనంలో తీసుకొచ్చి పడేసి ఉంటారని పలువురు చర్చించుకుటున్నారు. గత ప్రభుత్వం ప్రజాధనాన్ని ఏ విధంగా వృథా చేసిందనేదానికి నిదర్శనం ఇదేనంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. అటుగా వెళుతున్న కొందరు వాహనదార కవర్లు కూడా తీయని బూట్లు, బెల్లులను చూసి చేతపట్టుకుని వెళుతున్నారు. విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను ఇలా పడేయడంకటే వారికి పంపిణీ చేస్తే బాగుండేదని, అలా పడేసిన వారినిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న శ్రీగణేష దత్తసాయి మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు స్వావి వారికి కాగడ, సంధ్యా హారతి, పంచామృతాభిషేకం, నిత్య పూజలు, పల్లకిసేవ, ప్రత్యేక పూజలు, విశేష ఆలం కరణలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు భారీసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి కాయాకర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే మండలంలోని గండిపాళెం జలాశయం వద్ద వెలసి ఉన్న సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ, పలు సాంస్కృతిక కార్యక్రమంలో నిర్వహించారు.

## సోమశిలలో ఘనంగా గురు పూర్ణిమ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కోదండరామ స్వామి వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో గురువారం గురుపూర్ణిమను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం సాయిబాబాకు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు చంద్రమౌళి శర్మనిర్వహించారు. సికింద్రాబాద్ వాస్తవ్యులు ఉదయకర్తలగా దాతారం రామారావు, శాంతమ్మ వ్యవహరించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నూకల భవన్, నూకల చంద్ర, సుంకర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోగోలు మండల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే కావ్య

- గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతాం
- సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం
- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట ద్వారకా నగర్ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం గురు పౌర్ణమి సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి శిరిడి సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బోగోలు మండలం కొండ బిట్రగుంట అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని గౌరవరం నుంచి పాత బిట్రగుంట రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని శిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి గౌరవరం నుంచి పాత బిట్రగుంటకు రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా శిరిడి సాయిబాబా ఆలయానికి అవసరం అయిన మౌలిక వసతులు కావలసిన అభివృద్ధి చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. అనంతరం కావలి బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎద్దుల పందాల పోటీలను రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు కావలి శాసనసభ్యులు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేష సాయి మందిర వ్యవస్థాపకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్,టిడిపి నాయకులు రావి విజయ్, కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి,పైడి హర్ష, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ప్రజా విజ్ఞప్తుల ప్రత్యేక పరిష్కార వేదిక




**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం రెవిన్యూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల ప్రత్యేక పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. తాసిల్దార్ ప్రమీల, ఏఎస్ఐ హరిబాబులు ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. వ్యక్తి గత సమస్యల పరిష్కారాలు కోరుతూ కొందరు, గ్రామ సమస్యలు, చెరువు ఆక్రమణ తొలగించాలని అర్జీలు వచ్చాయి. త్వరితగతిన పరిష్కరిస్తామని తాసిల్దార్, ఏఎస్ఐలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జూలియా బాయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీజ, సర్వేర్లు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు ఆదర్శప్రాయుల పేర్లు : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఆదర్శప్రాయులైన పేర్లు పెడుతున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ముత్తుకూరు మండల కేంద్రం జడ్పీ హైస్కూల్ నందు మెగా పిటిఎం 2.0 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సోమిరెడ్డి ఫౌండేషన్ ద్వారా గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఆర్థిక సాయం చేశారు. మల్లిక వర్షిత అనే విద్యార్థిని ఫౌండేషన్ ద్వారా దత్తత తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. తదుపరి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం విద్యారంగంలో కొత్త చరిత్ర తీసుకొచ్చి చిన్నారుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ పరిపాలన చేస్తుందన్నారు. గత ఐదేళ్ల పరిపాలనలో అప్పటి పాలకులు అభివృద్ధిని విస్మరించినట్లు ఎమ్మెల్యే ఆరోపించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సరికొత్త ఆలోచనతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమలు సహకారంతో హై స్కూల్ ను ఐదు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా గిరిజన కాలనీలను దత్తత తీసుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలకు ఆయన సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తాము ఏనాడు రాజకీయాల్లో తప్పులు చేయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, ఏడుకొండలు, సర్పంచ్ లక్ష్మి, ఏఎంసి చైర్మన్ ధరణి, ఎంపీడీవో నాగమణి, ఉపాధ్యాయులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడుకు ఘనసన్మానం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కావాటి సురేష్‌నుయ గురువారం ఈపాఠశాల ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్, ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య ఘనంగా సన్మానించారు. సురేష్ ఇటీవలనే ఈపాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా బదిలీపై రావడంతో వెంకటసుబ్బయ్య ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆయన సారధ్యంలో ఈ పాఠశాల దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ షేక్ గౌస్‌బాషా,విశ్రాంత ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణరావు, బడుగు శ్రీనివాసులు, వ్యసాయమార్కెట్‌కమిటీ అధికారి మల్లిక శ్రీనివాసులు, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకురాలు మల్లిక ఇందిర, స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధి కృపారావు,పాఠశాల ఉపాధ్యాయులు కె.సుధీర్‌బాబు, కె.వెంకట లక్ష్మి, సిహెచ్ కరుణ, కె.కవిత, షేక్ మహబూబ్‌జానీ, షేక్ మస్తాన్‌షరీఫ్, పి.దొరస్వామిబాబు, వై.కరుణానిధి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్వా రంగంలో నూతన టెక్నాలజీ : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఆక్వా రంగంలో నూతన టెక్నాలజీని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గురువారం మత్స్య కళాశాలలో జాతీయ మత్య రైతు దినోత్సవం కార్యక్రమాన్ని కళాశాల నిర్వహించింది. ఈ సందర్భంగా ఆక్వా క్లినిక్‌తోపాటు బయో ఫ్లానిక్ యూనిట్ విభాగాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెద్ద ఎత్తున ఆక్వా రైతులు హాజరయ్యారు. కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేశారు. కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఏ బాలసుబ్రమణియన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని సాగించారు. నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ నిధుల ద్వారా ఈ కార్యక్రమాన్ని జరిపినట్లు కళాశాల తెలిపింది. అక్కడ ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. తదుపరి కొంతమంది రైతులు ఆక్వా రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. హేచరీల ద్వారా క్వాలిటీ సీడ్ సరఫరా అయ్యే విధంగా చూడాలని ఆక్వారైతులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధికార పార్టీ నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలిశెట్టి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంవత్సరంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందే లేదా అర్హులకు అందుతున్నాయా అనర్హులకు అందుతున్నాయని వార్డులో ప్రజలతో మమేకమయ్యేందుకు సుపరిపాలన తొలి అడుగున కార్యక్రమాన్ని తలపెట్టారు. వారి ఆదేశాల మేరకు నారా లోకేష్ పిలుపుమేరకు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి, ఐదవ క్లస్టర్ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటేశ్వర్లు 35వ వార్డు మాజీ కౌన్సిలర్ రమణయ్య, వార్డు ఇంచార్జ్ తుళ్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం 67, 69, 71 బూతుల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.అలాగే అర్హులైన వారు అందకుండా ఉంటే వారి వివరాలు సచివాలయంలో తెలపాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి ఉన్నతమైనదని అలాగే కావలి నియోజకవర్గంలో కూడా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభివృద్ధిలో ముందుకుపోతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్, బూత్ కన్వీనర్లు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని గోమతి నగర్ నారాయణ గోమతి సీబీఎస్సీ స్కూల్ నందు గురువారం లీప్ (లెర్నింగ్ ఎక్సెలెన్స్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్) ద్వారా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ గైడ్లెన్స్ అనుసరించి నారాయణ గ్రూప్ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనలతో మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నారాయణ స్కూల్ నందు ఉన్న అకాడమిక్ ప్రోగ్రాం, సిలబస్, మెయింటినె స్, టీచర్స్ క్వాలిఫికేషన్, పాఠ్యాంశం బోధించే విధానం, గేమ్స్, టైం టేబుల్, పరీక్షలు నిర్వహించడం, మాకు విధానం, తరగతి గది ఎన్విరాన్మెంటల్ మొదలైన వాటికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. అనంతరం పేరెంట్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. ఆటోల పోటీలకు ఒక ప్రత్యేక అధికారిగా అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దొరసానమ్మ జనరల్ మెడిసిన్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య, ప్రిన్సిపల్ సుధీర్, టీచర్, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోలాహలంగా మంత్రి ఆనం జన్మదినోత్సవవేడుకలు



● రక్తదానం, అన్నదానం ● వాడవాడలా కేక్‌కటింగ్‌లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో గురువారం స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను తెలుగుదేశం నాయకులు అత్యంత కోలాహలంగా, ఘనంగా ఆనందోత్సాహాలతో వేడుకలుగా నిర్వహించారు. పట్టణంలో, మండలంలోని గ్రామాల్లో, జాతీయరహదారిపై అడుగడుగునా ఆనంకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. కూక్‌కటింగ్‌లు, రక్తదానం, అన్నదానం తదితర కార్యక్రమాలు చేయడం, బాణాసంచా కాల్చడం తదితర కార్యక్రమాలను ప్రత్యేక పండుగ వాతావరణంలో నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కోలాహలంగా ఈకార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద అన్నాక్యాంటిన్ సమీపంలో పెద్దఎత్తున రక్తదానశిబిరం నిర్వహించారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం కూడా భారీగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ ఆత్మకూరు అభివృద్ధిప్రదాత, సీనియర్‌నేత, తమ ప్రియతమనేత, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నామని, ఆయననిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, మరింతగా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించిన సమయంలో వేలాదికోట్ల రూపాయలతో ప్రగతిని పరుగులు తీయించారని, నేడు మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రిగా ప్రగతిని పట్టాలెక్కించారని, అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా దూసుకెళుతుందని పేర్కొన్నారు. ఆయన సారథ్యంలో రానున్న నాలుగేళ్ళలో ఆత్మకూరు నియోజకవర్గం అన్నివిదాలా సర్వతోముఖాబివృద్ధి చెందనుందని ఆయన పేర్కొన్నారు. , మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా ఆనం రామనారాయణరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, కేక్‌లను కట్‌చేసి అందరికీ పంచిపెట్టడం, బాణాసంచా కాల్చడం, తదితర వేడుకలను నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని అన్ని గ్రామాల్లో పసుపుఫ్లెక్సీలమయం, ఆనం రామనారాయణరెడ్డి ఫోటోలమయంగా ఏర్పాటు చేసి శుభాకాంక్షలతో తమ అభిమానాన్ని ఆపార్టీ శ్రేణులు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, సీనియర్‌నాయకుడు కేతా విజయభాస్కరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, ఏఎంసి మాజీ చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, కౌన్సిలర్లు గంధళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, సూరా భాస్కరరెడ్డి, పొడమేకల పెంచలయ్యయాదవ్, షేక్ మహబూబ్‌బాషా, తెలుగుదేశం నాయకులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మద్దినేని నారాయణ, పాలేటి శేషారెడ్డి, దాసరి మధుసూధనరావు, కొప్పోలు చిన్నపురెడ్డి, గోరీ షబ్బీర్, రబ్బాని, రేష్మా, వడ్లమూడి వజ్రమ్మ, కోటేశ్వరి, పెళ్ళూరు సునీత, దాసరి బాలకృష్ణ, కాపా వెంకటసుబ్బయ్య,చిన్నా,చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, పరిటాలసత్యం, తోట సుబ్బారావు, పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కరటంపాడు హైస్కూల్లో కోలాహలంగా పేరెంట్స్‌మీటింగ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రధానోపాధ్యాయుడు ఇ.మాలకొండరావు అధ్యక్షతన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కోలాహలంగా జరిగింది. సమావేశంతోపాటు విద్యార్థులకు ఆటలు, ముగ్గులు తదితర పోటీలను కూడా నిర్వహించి బహుమతులందజేశారు. ఈకార్యక్రమంలో ఈపాఠశాలకు కోట్లాది రూపాయలతో మౌళిక వసతులు, విద్యార్థులకు యూనిఫారం దుస్తులు, నోటుపుస్తకాలు, టెన్త్‌లో ప్రతిభ చూపే విద్యార్థులకు కార్పోరేట్‌కాలేజిల్లో చదువుకునేందుకు లక్ష రూపాయలవంతున స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న మాజీ ఉపమండలాధ్యక్షుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలను, విద్యార్థులను ప్రభుత్వ నిర్ణయాల మేరకు, లక్ష్యం మేరకు అభివృద్ధిచేసేందుకు సమిష్టిగా కీషిచేద్దామని అతిథులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్య విలువైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని, అన్ని మౌళికవసతులు, విద్యార్థులకు అన్ని ఉపకరణాలు అందించాలన్న లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మధ్యాహ్నభోజనంకు సన్నబియ్యం సమకూరుస్తున్నారని, తల్లికివందనం పేరుతో విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమచేశారని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్దాసక్తులతో అభ్యశించాలని వారంతా సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు దావా పెంచలరావు,.పాఠశాల కమిటీ చైర్మెన్ పి.గౌస్‌ఖాన్, సర్పంచ్ పూనుగుంట రేవతి, ఉపసర్పంచ్ ఖాదర్‌బాషా, సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, పాఠశాల కమిటీ కోఆప్షన్ సభ్యులు పి.సాబ్జాన్ ఖాన్, టిడిపి నాయకుడు హనీఫ్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌వోలకు శిక్షన కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని బూత్‌లెవల్ ఆఫీసర్లకు తహశిల్దారు పి.పద్మజాకుమారి ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఓటర్ల నమోదు, మృతుల ఓట్లు తొలగింపు, మార్పులు, చేర్పులు తదితర అంశాల గురించి తహశిల్దారు శిక్షణనిచ్చారు. ఓట్లకు సంబంధించిన వివిద రకాల సమస్యలు, ఫిర్యాదులు ఉంటాయని, వాటిని పరిష్కరించే విధానాలగురించి తహశిల్దారు వివరించారు. శిక్షణ పొందిన బిఎల్‌వోలకు తహశిల్దారు పద్మజాకుమారి సర్టిఫికేట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌వో లలిత, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ఎస్.కొండయ్య, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం జన్మదినోత్సవ వేడుకలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో తెలుగుమహిళ రాష్ట్ర నాయకురాలు పులిమి శైలజారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది టిడిపి మహిళానాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి ఆమె ఈకార్యక్రమం నిర్వహించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వారు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రామనారాయణరెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, మరిన్న ఉన్నత పదవులు పొందాలని శైలజారెడ్డి ఆకాంక్షించారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుతున్న రామనారాయణరెడ్డి ఆత్మకూరు అభివృద్ధి ప్రదాతగా ప్రజలు కొనియాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు తెలుగుమహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావుపాళెంలో సుపరిపాలనలో తొలిఅడుగు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాళెంలో గురువారం మున్సిపల్ నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఆయన ప్రతి ఇంటికెళ్ళి తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈఏడాది పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి, ప్రజలకందిస్తున్న సంక్షేమఫలాలు, పరిష్కరిస్తున్న సమస్యలు గురించి ప్రజలకు వివరించడంతోపాటు ఆ వివరాలతో కూడిన కరపత్రాలను అందరికీ అందజేశారు. ఇప్పటికే ఈఏడాదిలో అమలుచేసిన ఎన్నికలనాటి హామీలైన పెన్షన్‌పెంపు, ఉచితంగా గ్యాస్‌సిలిండర్లు, విద్యార్థులకు తల్లికివందనం నగదు జమ తదితరాలను వివరించారు. ఈనెలలో అన్నదాతసుఖీభవ, వచ్చేనెల 15నుండి మహిళలకు ఉచితబస్‌సౌకర్యం, అనంతరం ఆడబిడ్డనిధి అమలు చేయనున్నామని ఆయన ప్రజలకు వివరించారు. ఇంటింటా ఏదేని సమస్యలున్నాయని అని అడిగి తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్డు, డ్రైన్ సమస్యలను మంత్రి రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళిఈసమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గడపగడపకు వెళ్ళి కరపత్రాలందజేసి ప్రభుత్వ పథకాలు పొందుతున్నారాలేదా అని అడిగి తెలుసుకోవడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు అయిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం సోమశిల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, పూర్వ విద్యార్థి వర్ల కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా 2024-2025 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సోమశిల ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానం సాధించిన 3000 రూపాయల నగదు, రెండో స్థానం సాధించిన 2000 రూపాయలు నగదు, మూడో స్థానం సాధించిన ఇద్దరికీ 1000 రూపాయలు నగదును వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, పూర్వ విద్యార్థి వర్ల కొండయ్య అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు అందజేశారు. 300 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అనంతరం వర్ల కొండయ్యను సోమశిల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కోఆప్షన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుండు రాధా, వైస్ చైర్మన్



పరుచూరి సంపూర్ణ, సోమశిల గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పల విజయకుమార్, మాజీ ఎంపీటీసీ యోగు పెంచలయ్య, సోమశిల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కు పుల్లయ్య, తెలుగుదేశం నాయకులు జంజం నారాయణ, అబ్దుల్ రెహమాన్, కొప్పాల నరసింహులు, పోకల శ్రీనివాసులు రెడ్డి, పొంగూరు మురళి, సుంకర వెంకటసుబ్బయ్య, ఉన్నత పాఠశాల కోఆప్షన్ సభ్యులు గుండు మధు, తదితరులు పాల్గొన్నారు.

### 'ఆనం' జన్మదిన వేడుకల సందర్భంగా

# అనుమసముద్రంలో రక్తదాన శిబిరం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి 74వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని అనుమసముద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు టిడిపిమండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలోమెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మా పెద్దాయన, మహానేత ఆనం రామనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా మంచి కార్యక్రమాలు టిడిపి నాయకులు కార్యకర్తలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా అనుమసముద్రం గ్రామంలో మెగా రక్త శిబిరం నిర్వహించడం జరిగింది ఈ రక్తదాన శిబిరంలో మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ముందుకు వచ్చి రక్త యూనిట్లు అందజేశారు అలాగే ఏఎస్.పేట హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా విచ్చేసినటువంటి పేరెంట్స్ కి మరియు విద్యార్థులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సుమారు 400 మందికి మధ్యాహ్న భోజనంలో స్వీట్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహా రెడ్డి గుడిపాడు సాగునీటి సంఘం అధ్యక్షులు దేవరాల హజరత్తయ్య సిబివరం సాగునీటి సంఘ అధ్యక్షులు దామెర హజరత్తయ్య దామెర అనిల్ కుమార్ సూరం జనార్దన్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు రక్తదాన శిబిరం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** భావి భారత పౌరులైన విద్యార్థుల భవిష్యత్‌లను చక్కగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల తోపాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని సెట్నెల్ సీఈఓ నాగేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక జాకీర్ హుస్సేన్ నగర్‌లోని ఎస్‌విఆర్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెట్నెల్ సీఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉచిత విద్యతో పాటు నాణ్యమైన భోజనం, స్టడీ కిట్స్, తల్లికి వందనం లాంటి ఆర్థిక ప్రోత్సాహాలతో విద్యా రంగాన్ని బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని యువజన పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ.. విద్యార్థినీ



విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాదు తల్లి తండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పిల్లలకు చదువు సంధ్యలతో పాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల భవితవ్యాన్ని నిర్ణయించేది నైతిక విలువలేనని తెలియజేశారు. స్కూలు కరెస్పాండెంట్ అందే శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ 2047 దార్శనికత, పాలనా దక్షతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పిల్లలకు బాల్యం నుంచే నైతిక విలువలు నేర్పించాలన్నారు. చదువులో రాణించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు ఆశీస్సులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి. రమేష్ బాబు, పోలీసులు జి.వి.రమణయ్య, జి.శివ కుమార్, పి.మధు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి : ఎంఈఓ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పాఠశాల అభివృద్ధి కితల్లి దండ్రులు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటరావుపల్లి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి పాఠశాలను సందర్శించి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యతలు, ఉపాధ్యాయుల బాధ్యతలు తెలియజేస్తూ పాఠశాల అభివృద్ధికి ఈ సమావేశమందు పాల్గొన్న విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అతిథులు, పూర్వ విద్యార్థులు, రాజకీయ నాయకులు అందరూ సహకరించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. తదుపరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు మండల విద్యాశాఖ అధికారిని ఘనంగా సన్మానించారు. ఈ సమావేశమునందు ప్రధానోపాధ్యాయులు చల్లా వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్స్‌కి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గృహాలకు స్మార్ట్ మీటర్స్ బిగించడానికి నిరసిస్తూ 32 వ డివిజన్ నందు సిపిఎం పార్టీ స్థానిక శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తూ స్టిక్కర్స్ అంటించారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడుతూ.. గృహ అవసరాలకు కరెంటు స్మార్ట్ మీటర్స్ బిగించడం వలన, కరెంటు చార్జీలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే ట్రూ అప్, సర్ చార్జీలు పేరుతో ప్రజలపై అధిక భారాలు మోపుతున్నారు. ప్రస్తుతానికి స్మార్ట్ మీటర్స్‌కి ఎటువంటి డబ్బులు వసూలు చేయకపోయినా, భవిష్యత్తులో కరెంటు బిల్లులో కలిపి స్మార్ట్ మీటర్స్ ఖరీదు వసూలు చేసే పరిస్థితి ఉంద న్నారు. డిమాండును బట్టి ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో ఎక్కువ కరెంటు వాడే సమయంలో ధర నిర్ణయించే పద్ధతి ఉందని, గతంలో స్మార్ట్ మీటర్స్‌ని వ్యతిరేకించిన తెలుగుదేశం ప్రభుత్వం, ప్రస్తుతం మరలా అదానికి మేలు చేసే విధంగా స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సామాన్య ప్రజలు కూడా అర్థం చేసుకొని తమ ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించకుండా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో 32 డివిజన్ శాఖ కార్యదర్శి ఖలీల్, వై.రంగయ్య, ఎస్.కె షాన్వాజ్, ఎస్ కే.జిలాని, ఎఎస్ ఇగ్బాల్. షేక్ అన్వర్. వి.సత్యం, ఎస్.కె నౌ షాద్, పి.మస్తాన్, ఎస్ కె.గౌస్. ఎస్‌కే జిలాని, ఎస్.కె సందాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** వెంగళరావు నగర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని మంజులవాణి అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. 32వ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, 33 వ డివిజన్ అధ్యక్షులు కరణం హాజరత్ నాయుడు, వెంగళరావు నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి రీనా భారతి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అవినాష్ మాట్లాడుతూ.. ఈ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాల్ని అందిస్తానని విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అనుసంధానంగా విద్యార్థుల యొక్క సమగ్ర అభివృద్ధి కోసమే ఈ మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయిని సి.మంజులవాణి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల యొక్క ఉన్నతికి సంపూర్ణ మూర్తి మత్వానికి పాటుపడేటందుకే ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం ప్రధాన ఉద్దేశం అన్నారు. తొలుత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సారథ్యంలో ఉపాధ్యాయులు భూషణ్ కుమార్, రాజకుమారి, వెంకటేశ్వర్లు, మస్తాన్, కవిత, నరసింహులు, గేరా షారోన్, సురేష్, మార్కండేయులు, సుధారాణి, శీనయ్య, 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్సిసి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు, ఎన్సిసి క్యాడెట్లు పుష్పగుచ్చాలతో విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్య అతిథులకు సాధనంగా స్వాగతం పలికారు. ఎన్సిసి క్యాడేట్లు నిర్వహించిన కవాతు అందరిని ఆకర్షించింది. అనంతరం తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతులైన వారికి బహుమతి



ప్రధానం చేయడం జరిగింది. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో పలు మొక్కలను నాటడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం విద్యార్థుల తల్లిదండ్రులకు అతిథులకు అందరికీ కూడా మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం సందర్భంగా భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# ఫోటో జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

## గాంధీబొమ్మ వద్ద జర్నలిస్టులు ఆందోళన, నిరసన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లా జగన్ పర్యటనలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శివక మార్పై దాడి చేయటం దారుణమని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం జర్నలిస్టులు నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ వద్ద నల్లరిబ్బన్ కట్టి నిరసన ప్రదర్శన చేశారు. గాంధీబొమ్మ చుట్టూ తిరుగుతూ గన్ అనుచరులు ఇలాంటి దాడులకు పాల్పడటం సిగ్గుచేటని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ మహేష్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి గంజాయి బ్యాచ్ చిత్తూరు స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శివకుమార్పై మానుపంగా దాడులు చేశారన్నారు. ప్రస్తుతం ఆ ఫోటో గ్రాఫర్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని ఆం ఆదోళన వ్యక్తం చేశారు. ఏది నిర్వహణలో ఉన్న ఫోటోగ్రాఫర్పై వైసీపీ మూకలు దాడులు చేసి కెమేరాను పగుల గొట్టి నానా బీభత్సవం సృష్టించారని ఇది క్షమించరాని నేరమన్నారు. నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ జర్నలిస్టులపై ఇలాంటి దాడులు చేయటం హేయమైన చర్యని జగన్ గుండాల్లారా ఖబద్దార్ అంటూ హెచ్చరించారు. జర్నలిస్టులకు ఒక పార్టీ అంటూ ఉండదని అన్ని కార్యక్రమాలకు వెలుతుంటారని అయితే జగన్ చిత్తూరు పర్యటనలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాపర్పై ఇలాంటి దాడులు చేయటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి బ్యూరో నాగరాజు, స్టాఫ్ రిపోర్టర్ అమరేంద్ర, లక్ష్మి నారాయణ, ప్రవీణ్, మనోజ్, ప్రదీప్, డేవిడ్, సునీల్, భారత్, స్టాఫ్ కామోరామెన్ జాకీర్, ఏబిఎన్ కెమెరామెన్ సాహిద్ పలువురు జర్నలిస్టులు, కెమెరామెన్లు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలకు మహిళలపై గౌరవం లేదు : చంద్రా మధుసూదన్ రావు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ నేతలకు మహిళలపై అభిమానం, గౌరవం ఎప్పటికీ లేదని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు విమర్శించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం వరికుంటపాడులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ నేతలకు మహిళలపై అభిమానం లేదా గౌరవం ఎప్పటికీ లేదని విమర్శించారు. గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలినే పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలవడానికి వెళ్లిందని షర్మిలపై కూడా అసభ్య వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వైసీపీకి సంస్కారాలే లేవని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ అధినేత బాటలోనే ఆ పార్టీకి చెందిన మిగిలిన నాయకులు నడుస్తున్నారని పేర్కొన్నారు. కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి జిల్లా రాజకీయాలలో మకుటం లేని, మచ్చలేని మారాజుగా పేరు తెచ్చుకున్నారు. వారిపై ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అటువంటి వ్యక్తిని కఠినంగా శిక్షించాల న్నారు. జిల్లాలో వేమిరెడ్డి దంపతులు సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని వాటిని చూసి తట్టు కోలేక ప్రసన్న కుమార్ రెడ్డి పిచ్చి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆయనపై మండిపడ్డారు. అలాగే కోవూరు నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని ఓర్వలేక ఎన్నికల ఓటమిని జీర్ణించుకోలేక పాలనాపరంగా విమర్శలు దొరకక మతిభ్రమించి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతు న్నారన్నారు. సమాజంలో మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సింది పోయి మహిళలను అగౌరవ పరచడం వైసిపి నాయకులకు పరిపాటిగా మారిందని అలాంటి పద్ధతి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. మహిళలను అగౌరవపరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రసన్న కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాజకీయాల నుంచి బహిష్కరించాలని మధుసూదన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యకు పెద్దపీటవేస్తున్న ప్రభుత్వం

- అనేకసంస్కరణలతో మార్పులు
- విద్యతో ఉజ్వలభవిష్యత్తు
- మెగా పేరెంట్స్‌మీట్‌లో అధికారులు, అతిథులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధా న్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు అనేక సంస్కరణలు తెచ్చారని, పాఠశాల విద్య నాణ్యంగా, సౌకర్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబు చర్యలు తీసు కుంటున్నారని పలువురు అధికారులు, అతిథులు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ ఆదేశాలమేరకు అన్ని పాఠశాలల్లో మెగాపేరెంట్స్‌మీటింగ్ ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్‌ఆర్‌పల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కావాటి సురేష్ అధ్యక్షతన, స్కూల్‌కమిటీ చైర్‌పర్సన్ సుల్తానా, మండల విద్యాశాఖాధికారిణి అనంతలక్ష్మి, స్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్ సోమా వెంకటసుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ గౌస్‌బాషా, విశ్రాంత ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణరావు, బడుగు శ్రీనివాసులు, వ్యసాయమార్కెట్‌కమిటీ అధికారి మల్లిక శ్రీనివాసులు, పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకురాలు మల్లిక ఇందిర, స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధి కృపారావు, తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఎంయివో అనంతలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల్లో మౌళికవసతులు, మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు, షూలు, టైలు, ఉచితంగా సమకూరుస్తుందని, అర్హత,అనుభవం కలిగిన ఉపాధ్యాయలచే బోధన గావిస్తుందని, అన్నింటినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మంచి విద్య పొందాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు కావాటి సురేష్ మాట్లాడుతూ ఈపాఠశాలలో ప్రభుత్వ నియమావళిమేరకు విధులు అంకితభావంతో నిర్వహిస్తానని, ప్రభుత్వ ఆశయం మేరకు స్కూలను, విద్యార్థులను తీర్చిదిద్దుతానని, తమ ఉపాధ్యాయుల సమిష్టికృషి తో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభించేలా తమవంతుగా కృషిచేస్తామని పేర్కొన్నారు. అతిథులు ప్రసంగిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులు అధికంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, తదనుగుణంగా విద్యార్థులు అభ్యశించాలని, తల్లిదండ్రులు తమ బిడ్డపట్ల శ్రద్ధ తీసుకోవాలని, నేడు విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయని, నేటి ఆధునిక సాంకేతికతా యుగానికి అనుగుణంగా నైపుణ్యాలతో, విలువలతో కూడిన విద్య పొందేలా అటు ఉపాధ్యాయుల తోపాటు ఇటు తల్లిదండ్రులు కూడా కృషిచేయాలని వారు కోరారు. పాఠశాలలో తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి తమవంతుగా సహకారమందిస్తామని వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఈపాఠశాల పూర్వవిద్యార్థి, ఉపాధ్యాయుడు బడుగు శ్రీనివాసులు టెన్త్‌లో ప్రతిభ చూపిన ప్రథమ,ద్వితి,తృతియస్థానం విద్యార్థులకు 5వేలు, 3వేలు, 2వేల రూపాయల నగదును అందజేశారు. ఈపాఠశాలకు తనవంతుగా మైక్‌సెట్ అందజేస్తానని మల్లిక ఇందిర ప్రకటించగా టెన్త్‌లో స్కూల్ ఫస్ట్ వచ్చే విద్యార్థికి నగదుపారితోషికంతో సన్మానిస్తామని సోమా వెంకటసుబ్బయ్య ప్రకటించారు. ఈసమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.సుధీర్‌బాబు, కె.వెంకటలక్ష్మి, సిహెచ్ కరుణ, కె.కవిత, షేక్ మహబూబ్‌జానీ, షేక్ మస్తాన్‌షరీఫ్, పి.దొరస్వామిబాబు, వై.కరుణానిధి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** బారా షహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నేత్రత్వంలో అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పండుగ జరుగుతున్న అన్ని రోజులు ప్రణాళిక బద్దంగా విధులను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం కల్పిస్తూ రొట్టెల పండుగ ప్రారంభ తేదీకి ముందు నుంచే వస్తున్న భక్తులను, పండుగ తేదీ ముగిశాక కూడా వస్తున్న భక్తుల తాకిడిని తట్టుకునేలా 24 గంటలు నెల్లూరు నగరపాలక సంస్థ సిబ్బంది సేవలను అందిస్తున్నారు. దర్గా ప్రాంగణంలో భక్తులు నడిచే మార్గాలకు రెండు వైపులా ఏర్పాటుచేసిన డస్ట్ బిన్లనుంచి సేకరించిన వ్యర్థాలు, స్వర్ణాల చెరువు తీరం వెంబడి ఘాట్ ప్రాంతంలో సేకరించిన వ్యర్థాలతో పాటుగా అన్ని పార్కింగ్ స్థలాలలోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా సేకరించి చెత్త సేకరణ వాహనాలకు, ఆ వాహనాల నుంచి భారీ కంపాక్టర్లకు వ్యర్థాలను చేరవేసి దర్గా ప్రాంగణం బయటకు క్రమంతప్పకుండా తరలించడంతో పాటు అధునాతన స్వీపింగ్ మిషన్ల ద్వారా సేకరించిన వ్యర్థాలను కూడా షిఫ్టులవారీగా సిబ్బందితో క్లియర్ చేయిస్తున్నారు.

## పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలి : డిప్యూటీ డీఈఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నియమావళి, ఆశయం, లక్ష్యం మేరకు ఉపాధ్యాయులు విధులు నిర్వహించి పాఠవాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్య త్తుకు కృషిచేయాలని ఆత్మకూరు డివిజన్ డిప్యుటి డియివో జానకిరామ్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జెడ్పిహైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు వి.పోతులూరయ్య అధ్యక్షతన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అతిదిగా పాల్గొన్న జానకిరామ్ ప్రసంగించారు. ప్రభుత్వం పాఠశాల విద్యకు అధికప్రాధా న్యత ఇస్తుందని, విద్యాశాఖ కమీషనర్ ఆదేశాలను తుచ తప్పక పాటించా లన్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు అన్నివసతులతోపాటు నాణ్యమైన విద్య అందించాల న్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనానికి కూడా సన్నబియ్యం అందిస్తున్నార న్నారు. ప్రధానోపాధ్యాయుడు పోతులూ రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యంమేరకు పాఠశాలను నిర్వమిస్తామని, బోధన సాగిస్తామని, పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతుగా కృషి సాగిస్తామని పేర్కొన్నారు. ఈసమావేశంలో ఎంయివో మల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పార్లపల్లి నాగరాజారావు, ఆర్.వెంక టేశ్వర్లు, పి,ప్రసాద్, డి.మాల్యాద్రి, డి.మహబూబ్‌ఖాన్, శ్రీదేవి, సుబ్రహ్మ ణ్యం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవడమే

## మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉద్దేశం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర స్పర సహకారంతో విద్యార్థులు ఉన్న త శిఖరాలను అందిపుచ్చుకోవ డమే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 ప్రధాన ఉద్దేశమని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చుని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక ధనలక్ష్మీపురం నారాయణ సిబిఎస్‌ఈ (డే)స్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0తో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చున్నారు. తమ విద్యా సంస్థల ఆధ్వర్యంలో విలువలతో కూడిన నాణ్యమైన విద్యనందిస్తున్నామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో మమేకమై ప్రణాళిక బద్ధంగా స్నేహపూర్వక వాతావరణం లో విద్యనంది స్తున్నారన్నారు. అలాగే తల్లిదండ్రులు విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలనీ, సమాజంలో నైతిక విలువలను పాటించేలా తగు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళలను కించ పరిచేలా మాట్లాడడం ప్రసన్నకు తగదు

### మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు సుమలత వెల్లడి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని కించపరిచే విధంగా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డికి మాట్లాడడం తగదని నెల్లూరు జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు సుమలత పేర్కొన్నారు. గురువారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది వీర నారీమణులు పోరాటం చేసిన భారత గడ్డమీద స్త్రీలకు విలువ లేకుండా పోతుందనీ, స్త్రీలు భారతదేశ ఆర్థిక రాజకీయ విషయాలలో పురుషులతో సమానంగా పరిగెడుతున్నారు. స్త్రీలు ఎందులోను తక్కువ కాదని సమాజంలో ప్రతి రంగంలోనూ స్త్రీ జాతి పాత్ర ఎంతో ఉందని అటువంటి స్త్రీని ఇష్టం వచ్చినట్టు దూషించడం ప్రసన్నకుమార్ రెడ్డికి తగదన్నారు. వ్యక్తిగత హననంకి పాల్పడం చట్టరీత్యా నేరమని ఇటువంటి చర్యలుకు ఎవరు పాల్పడిన వారు సమాజంలో ఎంత గొప్ప వారైనా సహించకూడదన్నారు. ఇటువంటి వాటిని ప్రోత్సహించడం సరికాదని తెలుసుకోవాలన్నారు. తాము మహిళలపై ఇలాగే మాట్లాడుతాం అని ఎవరైనా అనుకుంటే స్త్రీ శక్తి ముందు తలదించుకోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిచారు. చరిత్రలో ఆడవారిని ఇబ్బంది పెట్టిన వాళ్ళు ఎవరు బాగుపడలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. సభ్య సమాజం తలదించుకునేలా ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. స్త్రీలను దేవతల పూజించే మన భారత ఖండంలో ఇలాంటి మాటలకు తావు వుండకూడదని, మిమ్మల్ని నవ మాసాలు మోసి కన్నది కూడా ఒక స్త్రీ అని మరచిపోవద్దున్నారు. వీలైతే స్త్రీలను గౌరవించండి లేదంటే గమ్మున ఉండండి కించపరిచేలా వ్యాఖ్యనిస్తే మహిళా లోకం ఊరుకోదాని, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఈ మాటలను తీవ్రంగా ఖండిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవల్లిక అనూష భూదేవమ్మ విజయమ్మ గిరిజమ్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై మాజీ మంత్రి నల్లపురెడ్డి.. అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నా..

### మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులు క్రితం కోవూరు రుక్మిణి కళ్యాణ మండపంలో జరిగిన వైసీపీ నియోజక వర్గ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, గౌరవ శాసన సభ్యులైన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై అసభ్యంగా తనస్థాయి మరిచి నీచమైన వ్యాఖ్యలు చేయడం చాలా దారుణం ఈ వ్యాఖ్యలు చదివిన కోవూరు నియోజకవర్గంలోని ప్రతి ఓటరు, మహిళా ఓటర్లు సిగ్గుతో తలదించుకుని ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంత నీచుడా అని ఆశ్చర్య పోతున్నారు. ప్రశాంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా కోవూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినప్పుడే ప్రసన్నకుమార్ రెడ్డి రాజకీయ జీవితం ముగిసిన అధ్యాయం అయినదని కోవూరు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలతో వ్యక్తిగత జీవితం కూడా ముగిసినట్లే కోవూరు నియోజకవర్గ ప్రజల దృష్టిలో ప్రసన్న రాజకీయ జీవితం ముగిసిన ఘట్టం. జిల్లాలో ఒక మహోన్నత చరిత్ర గల కుటుంబంలో జన్మించి ప్రసన్నకుమార్ రెడ్డి చీడపురుగుల తయారయ్యాడని కోవూరు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డి నామినేషన్ వేసిన రోజే నియోజకవర్గ ప్రజలు ఒక తల్లిగా ఒక సోదరిగా, ఒక శ్రేయోభిలాషిగా భావించి బ్రహ్మరథం పట్టారు. ఈరోజు ఒక దేవతగా కోవూరు నియోజకవర్గ ప్రజల మనసుల నిండా నిండిపోయారు. ఏమాత్రం రాజకీయ విలువలు మిగిలి ఉన్న సమాజంలో ప్రసన్నను రాజకీయంగా బహిష్కరణ చేయాలన్నారు.

# ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి 74వ జన్మదిన వేడుకలను ఏఎస్పేట మండలంలో ఘనంగా నిర్వహించారు ఏఎస్ పేట మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి టిడిపి మండల ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో మంత్రి ఆనం జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఏ ఎస్ పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు దర్గా లోపల ఉన్న నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేపు వస్త్రాలు ఉంచి పూల దుప్పట్లు కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు అనంతరం దర్గా మెయిన్ గేటు వద్ద భారీ కేక్ ను ఏర్పాటు చేసి కట్ చేశారు అనంతరం ఆనం అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు కేకును పంచిపెట్టారు ఈ సందర్భంగా సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి దేవరాల హజరతయ్యా ఏలూరి మాలాద్రి నాయుడు మాట్లాడుతూ.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేయాలని ఆకాంక్షించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్యాబినెట్లో దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి ఆ పదవికి ఎంతో వన్నెతెచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు షేక్ జిలాని భాష దామెర అనిల్ కుమార్ హజరత్తయ్య మహేష్ సూరం జనార్దన్ రెడ్డి సూరం నవీన్ రెడ్డి షేక్ రహమత్ నవాజ్ గోపాల్ రెడ్డి షకీల్ ఆబిద్ వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కాపురం గ్రామంలోనీ మెయిన్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చంద్రపడియా గ్రామానికి చెందిన యువ నాయకుడు కాకునూరి వెంకటేశ్వర్ రెడ్డి కుమారుడు వెంకటకృష్ణరెడ్డి మెగా పిటిఎం కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులను పంపిణీ చేశారు అంతేకాకుండా సమావేశానికి విచ్చేసిన విద్యార్థులకు తల్లిదండ్రులకు భోజన సదుపాయాన్ని కల్పించారు ఈ సందర్భంగా సర్పంచి ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించినట్లయితే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించవచ్చునని తెలిపారు బిడ్డల విద్య కోసం విరాళాలు అందించిన దాతలకు ఎంతో ఉదారత కలిగిన వారవుతారని తెలిపారు. అలాగే వెంకటకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తీర్చేందుకు ఎప్పుడు ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి కర్నాటి శ్రీనివాసన్ రెడ్డిగాలి మాధవరెడ్డి కార్యదర్శి విజయమ్మ డిజిటల్ అసిస్టెంట్ వనజ స్కూల్ కమిటీ చైర్మన్ కానాల భారతి విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

# అన్నా క్యాంటీన్ పనులను పరిశీలన.. చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని తాసిల్దార్ కార్యాలయంలో శరవేగంగా జరుగుతున్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు గురువారం నాడు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ బిల్డింగ్ పనులను దగ్గర నుండి పరిశీలించారు సందర్భంగా ఆయన పనులను సకాలంలో చేసి భవన నిర్మాణం పూర్తిచేసి అందజేయాలన్నారు అప్పుడే భవన నిర్మాణ లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు.

# ఎన్నికల నిర్వహణలో బూత్ లెవల్ అధికారుల పాత్ర కీలకం : కమిషనర్ వై.ఓ నందన్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో బూత్ లెవెల్ అధికారుల పాత్ర కీలకమని నెల్లూరు సిటీ నియోజకవర్గం (117) ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అదికారి వై.ఓ. నందన్ పేర్కొన్నారు. గురువారం నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని బి.ఎల్.ఓ లకు నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణకు కమిషనర్ హాజరై బి.ఎల్.ఓ లతో మాట్లాడుతూ ఇసిఐ ఆదేశాల మేరకు ఈ నెల 10, 14, 15, 16, 17వ తేదీలలో నియోజకవర్గంలోని బీఎల్ఓలు అందరికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు షెడ్యులు ప్రకారం బి.ఎల్.ఓ లకు కేటాయించిన తేది, సమయం ప్రకారం శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. సచివాలయం సిబ్బందికి ఇటివల జరిగిన బదిలీలలో భాగంగా ఎవరైనా బదిలీ అయి ఉత్తర్వులు అందుకున్నప్పటికీ ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాల్సిందేనని స్పష్టం చేశారు. శిక్షణలో అధికారులు తెలియజేసిన వాటిని శ్రద్ధగా విని, ఖచ్చితంగా ఆచరించాలని కమిషనర్ బి.ఎల్.ఓ లకు సూచించారు. బీఎల్.ఓ లకు ఎలాంటి సమస్యలున్నా, అనుమానాలున్నా తనతో పాటు, సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో ఏఈఆర్ఓ షేక్ షఫీ మాలిక్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో భారత ఎన్నికల సంఘం - ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రటిక్ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూతు లెవెల్ ఆఫీసర్స్‌కు ఎన్నికల జాబితా నిర్వహణ ఎలక్ట్రోలర్ మేనేజ్మెంట్ శిక్షణ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 118- నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్టర్ అధికారి, 118- నెల్లూరు రూరల్ నియోజకవర్గం, నెల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం తేదీ 10-07-2025 న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం 48 మంది బూత్ లెవెల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డిటి జమీర్ భాష, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.